www.vishalabharati.com
epaper.vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
13 సెప్టెంబర్ 2026
సంపుటి:4 సంచిక: 249

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## తెలంగాణ అసెంబ్లీకి ఒకరోజు పొడిగింపు..

- అసెంబ్లీ సమావేశాలకు మరో రోజు పొడిగింపు
- మూడు రోజుల విరామం తర్వాత బుధవారం సభ
- 22A భూములపై మంత్రులతో సీఎం రేవంత్ భేటీ
- విచారణపై మంగళవారం కీలక నిర్ణయం?

02



## ఉచితం అనగానే ఎగబడ్డారు..

- ఉచిత కూల్‌డ్రింక్స్ అంటూ సోషల్ మీడియాలో వైరల్
- బాటిళ్ల కోసం భారీగా తరలివచ్చిన జనం
- ఈ నెల 19తో ముగియనున్న ఎక్స్‌పైరీ డేట్
- స్టాక్ క్లియర్ చేసేందుకేనా అంటూ అనుమానాలు

03



## ఖైరతాబాద్ గణేష్‌కు భారీ రద్దీ

- 30 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- 500 మంది ట్రాఫిక్ సిబ్బందితో ప్రత్యేక పర్యవేక్షణ

06

రాష్ట్రంలో రేషన్ కార్డులపై కొన్ని నెలలుగా చర్చ జరుగుతున్నది. తెలంగాణలో కోటి 15 లక్షల కుటుంబాలు ఉంటే, కోటి 6 లక్షల కుటుంబాలకు కార్డులు జారీ చేయడం.. జనాభా 3.55 కోట్లు ఉంటే, 3.42 కోట్ల మందికి సన్న బియ్యం అందుతుండడంతో రాష్ట్రంలో అందరూ పేదలేనా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ట్యాక్స్ పేయర్స్, ఉద్యోగులు, పెన్షనర్లు, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్, వివిధ రంగాల ప్రొఫెషనల్స్ కూ రేషన్ కార్డులు జారీ అయినట్టు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో వైట్, పింక్ రేషన్ కార్డులు ఉండేవి. కానీ ఇప్పుడు వైట్ రేషన్ కార్డు ఒక్కటే ఉన్నది. దాన్ని బీపీఎల్ కుటుంబాలకు ప్రభుత్వం అందజేస్తున్నది. ఆ కార్డు ఆధారంగానే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది. అయితే సంపన్న కుటుంబాలకు సైతం తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, వాళ్లూ సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నారనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కార్లలో వచ్చి మరీ ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం పొందుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



చాలా సంక్షేమ పథకాలకు వైట్ రేషన్ కార్డు ప్రామాణికంగా ఉండడంతో అనర్హులకు సైతం ఫలాలు అందుతున్నాయని, ఫలితంగా రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నదని ఇటీవల హైకోర్టు వ్యాఖ్యానించింది. కార్లలో తిరిగే, గేటెడ్ కమ్యూనిటీల్లో ఉండే వాళ్లకూ రేషన్ కార్డులు జారీ అయ్యాయని ప్రతిపక్షాలతో పాటు అధికార పార్టీ నేతలూ వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విమర్శల నేపథ్యంలో భవిష్యత్తులో ఏపీఎల్ కుటుంబాలకు వేరే కార్డులు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ రెండున్నరేండ్లలో 16 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నది.

# పేదల కార్డులో పెద్దలెందరో..!

### రేషన్ కార్డులపై పెరుగుతున్న విమర్శలు

- 96శాతం మందికి సన్న బియ్యం
- అనర్హులకు కార్డుల ఆరోపణలు
- ఏపీఎల్ కార్డులపై ప్రభుత్వం యోచన
- మండలిలో రేషన్ కార్డులపై చర్చ
- ప్రజాధనం దుర్వినియోగం పై హైకోర్టు ఆందోళన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** గత ప్రభుత్వం చేయలేని పనిని తాము చేశామంటూ స్మార్ట్ కార్డుల జారీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. అయితే లబ్ధిదారుల్లో చాలా మంది అనర్హులు ఉన్నారన్నా ఆరోపణలు వస్తున్నాయి. వైట్ రేషన్ కార్డు పొందాలంటే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధన ప్రకారం పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షన్నర కుటుంబ వార్షిక ఆదాయం మాత్రమే ఉండాలి. మిగతా 3లో..

## రియల్ ఎస్టేట్‌లో వేల కోట్లు సంపాదించేవాడిని..!

- డబ్బుల కోసమే అయితే రాజకీయాల్లోకి వచ్చేవాడిని కాదన్న సీఎం రేవంత్
- రియల్ ఎస్టేట్ బిజినెస్‌లోనే ఉంటే భారీగా సంపాదించేవాడినని వెల్లడి
- కోకాపేట, పుప్పాలగూడ ప్రాంతాలు గోల్డ్ మైన్స్ అవుతాయని ముందే అంచనా
- తనపై వస్తున్న రియల్ ఎస్టేట్, కమీషన్ల ఆరోపణలపై అసెంబ్లీలో స్పష్టత
- జడ్పీటీసీ నుంచి సీఎం స్థాయి వరకు సాగిన తన రాజకీయ ప్రస్థానం
- డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు తెరలేపాయి. తనపై వస్తున్న ప్రతిపక్షాల విమర్శలకు ఆయన చాలా గట్టిగా సమాధానం చెప్పారు. అసలు తనకు డబ్బు సంపాదించాలనే ఆలోచన ఉంటే తాను ఎప్పుడో రాజకీయాలకు దూరంగా ఉండేవాడినని స్పష్టం చేశారు. కేవలం ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఒకప్పుడు తాను రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నానని గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలోనే హైదరాబాద్‌లోని పశ్చిమ ప్రాంతాల భవిష్యత్తును తాను స్పష్టంగా అంచనా వేశానని చెప్పారు. కోకాపేట, పుప్పాలగూడ, మంచిరేవుల లాంటి ప్రాంతాలు అప్పట్లోనే తన కంటికి భవిష్యత్ బంగారంలా మిగతా 2లో..

## సిద్ధిపేటలో 100 ఎకరాల భూకబ్జా!



- హరీశ్ రావుపై కవిత సంచలన ఆరోపణలు
- సిద్ధిపేటలో 100 ఎకరాల భూముల బదిలీపై సవాల్
- రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ల సంఘానికి అధ్యక్షుడు
- ఆర్టీఐని అడ్డుపెట్టి వేల కోట్లు పోగేసుకున్నారన్న విమర్శ
- అసెంబ్లీని వేదికగా చేసుకుని గొప్పలు చెబుతున్నారని మండిపాటు
- రేవంత్ పేరు చెబితేనే దందాలు, కబ్జాలు గుర్తుకువస్తాయని వ్యాఖ్య

02

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టులో కీలక ముందడుగు..

- ఆదిలాబాద్ JUA ప్రాజెక్టుపై కీలక సమీక్ష
- వచ్చే వారంలో నోడల్ ఆఫీసర్ల నియామకం
- 1,500 ఎకరాల అదనపు భూసేకరణకు నిర్ణయం
- సివిల్ టెర్మినల్‌తో పాటు MRO సదుపాయం

03





## కాంగ్రెస్ మెడలు వంచుతాం..!


- ఏబీవీపీ కార్యకర్తలపై లాఠీచార్జీని ఖండించిన బండి సంజయ్
- పోలీసుల దాడితో అస్వస్థతకు గురైన నేతకు సీపీఆర్
- అరెస్ట్ చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి
- జీవో 9ని తక్షణమే రద్దు చేయాలని విజ్ఞప్తి
- సమస్యలు తీర్చకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక

02

## మంత్రి పొంగులేటికి ఎన్‌హెచ్‌ఆర్సీ షాక్

### రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్‌పై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్

- మంత్రి పొంగులేటి కుటుంబ సంస్థపై కేంద్ర విచారణ
- మానస హిల్స్‌లో అనుమతులు లేని భారీ తవ్వకాలు
- రెండు నెలల్లోగా చర్యలకు ఆదేశాలు
- లాయర్ రామారావు ఫిర్యాదుతో విచారణ
- అధికారుల మౌనంపై కమిషన్ నిలదీత



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాజేంద్రనగర్ మానస హిల్స్ ప్రాంతంలో జరుగుతున్న భారీ అక్రమ తవ్వకాల వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఎలాంటి అనుమతులు లేకుండానే ఈ పనులను కొనసాగిస్తోందని తేలింది. రాత్రింబవళ్లు భారీ యంత్రాలను ఉపయోగించి కొండలను పిండి చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపాయి. స్థానిక పర్యావరణాన్ని పూర్తిగా నాశనం చేస్తూ సాగుతున్న ఈ అక్రమ మైనింగ్‌ను చూసి సామాన్య ప్రజలు నివ్వెరపోతున్నారు. ఈ తంతుపై హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మనేని నేరుగా జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. పర్యావరణ అనుమతులు లేకపోయినా ప్రభుత్వ శాఖలు మౌనంగా ఉండటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. సామాజిక బాధ్యతను విస్మరించి అధికార బలంతో సాగిస్తున్న ఈ అక్రమ ధ్వంసాన్ని అడ్డుకోవాలని ఆయన చేసిన పోరాటం ఇప్పుడు విజయవంతం అయింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ ఈ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ పాల్పడుతున్న అక్రమ మైనింగ్‌పై కేంద్ర స్థాయిలో సమగ్ర విచారణ జరపాలని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర గనుల శాఖ కార్యదర్శికి స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. కేవలం రెండు నెలల వ్యవధిలోగా పూర్తి స్థాయి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఆర్సీ తేల్చిచెప్పింది. ఈ విచారణకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని పిటిషనర్ రామారావుకు అధికారికంగా అందించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఎటువంటి మిగతా 3లో..

## క్యూర్.. లాభమా? భారమా?

- హైదరాబాద్‌లో నూతన కోర్ అర్బన్ రీజియన్ బిల్లు ప్రతిపాదన
- బహుళ శాఖల సమన్వయంతో నగరంలో మెరుగైన పాలనా వ్యవస్థ
- ఆస్తిపన్ను లెక్కింపు మరియు విధానంలో కీలక మార్పులు
- నీరు, పారిశుధ్య ఛార్జీలతో పాటు ఒకే సమగ్ర బిల్లు జారీ
- వృద్ధులు, స్థిర ఆదాయం లేనివారికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి
- పాలనా వికేంద్రీకరణతో పాటు అధికారులు జవాబుదారీగా ఉండాలి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ మహానగరం రోజురోజుకూ విపరీతంగా విస్తరిస్తోంది. కోట్ల మంది ప్రజలు ఇక్కడ జీవిస్తున్నారు. నగర జనాభా గత ఏడు దశాబ్దాలలో భారీగా పెరిగింది. అయితే ప్రస్తుత పాలన మాత్రం పాత చారిత్రక నిబంధనల ఆధారంగానే నడుస్తోంది. ఈ పెద్ద అంతరాన్ని తొలగించేందుకు ప్రభుత్వం కొత్త కోర్ అర్బన్ రీజియన్ బిల్లును తెచ్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దీనిని శాసనసభలో ప్రవేశపెట్టారు. గ్రేటర్ హైదరాబాద్‌తో మిగతా 2లో..

## మాక్ అసెంబ్లీ.. కేసీఆర్ హాజరు అవ్వరా?

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ'
- అసెంబ్లీలో అవమానం తప్పదనే ఉద్దేశంతో సభకు దూరంగా ఉంటున్న కేసీఆర్
- సొంత పార్టీ మాక్ సభకు కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదనే ప్రశ్న
- డూప్లికేట్ సభలకు వస్తారు కానీ అసలు సభకు రారనే ప్రత్యర్థుల విమర్శలు
- కేడర్ సమావేశాలకే పరిమితమై పబ్లిక్ షోల విషయంలో ఆచితూచి అడుగులు
- గులాబీ బాస్ వ్యూహంపై రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారిన చర్చ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో గులాబీ పార్టీ నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. అసెంబ్లీ వేదికగా తమ గళం వినిపించాల్సిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు దూరంగా ఉండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభలో అవమానాలు ఎదురవుతాయనే భయంతోనే మిగతా 2లో..

## ధరణితో భూముల బందీ


- ధరణి పోర్టల్‌తో రైతులు, పేదలకు తీవ్ర కష్టాలు: మంత్రి పొంగులేటి
- 55 మాడ్యూళ్ల తప్పులతో నిషేధిత జాబితాలోకి భూములు చేరిక
- ధరణి సమస్యలతో మనస్తాపం చెంది పలువురు రైతుల ఆత్మహత్యలు
- 'సీక్రెట్ లాక్'తో భూముల బదలాయింపుల్లో పారదర్శకతకు గండి
- కేసీఆర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లినా పట్టించుకోలేదని విమర్శ
- గత తప్పులు సరిదిద్ది రైతుల భూములకు రక్షణ కల్పించడమే లక్ష్యం

03

# క్యూర్.. లాభమా? భారమా?

**మొదటిపేజీ తరువాయి**

పాటు సైబరాబాద్ మల్కాజ్‌గిరి ప్రాంతాల జనాభా ఇప్పుడు సుమారు కోటి ముప్పై లక్షలకు చేరింది. ట్రాఫిక్ సమస్యలు తాగునీటి ఇబ్బందులు వరద ముప్పు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. పలు శాఖల మధ్య సరైన సమన్వయం కొరవడింది. ఈ నేపథ్యంలో సమగ్ర పాలన అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. సామాన్యుడి కోణంలో ఈ కొత్త వ్యవస్థ రాకతో సేవలు ఎంతవరకు మెరుగవుతాయి? దీనివల్ల సామాన్యులు చెల్లించాల్సిన మూల్యం ఎంత? ఈ ప్రశ్నలకు సమాధానాలు రాబోయే కాలంలో స్పష్టంగా తెలియాల్సి ఉంది. ప్రజలందరికీ ఈ కొత్త మార్పుల పట్ల పూర్తి అవగాహన అత్యవసరంగా మారింది. నగరంలో ఒక చిన్న అండర్‌పాస్‌లో నీరు నిలిచిపోతే జీహెచ్ఎంసీ జలమండలి ట్రాఫిక్ పోలీసులు హైడ్రా సంస్థలు కలిసి పనిచేయాల్సి వస్తోంది. ఈ విభేదాలను సమన్వయ లోపాలను తగ్గించడమే సీయూఆర్ ఈ ప్రధాన లక్ష్యంగా ఉంది. ఒకే డిజిటల్ సేవల పోర్టల్ సమగ్ర బిల్లింగ్ విధానం భవన అనుమతులు రావడం ఇందులో ప్రత్యేకతలు. ట్రాఫిక్ భద్రత విపత్తుల నిర్వహణ చెరువుల పరిరక్షణ కోసమని ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నారు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో సక్రమంగా పనిచేస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు పూర్తిగా తొలగిపోవాలి. ప్రజలు చేసే ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం వేగంగా దక్కాలి. డిజిటల్ పద్ధతుల్లో పనులు జరగడం వల్ల సమయం ఆదా అవుతుంది. పారదర్శకత పెరుగుతుందని అధికారులు గట్టిగా చెబుతున్నారు. ఈ సంస్కరణలు నిజంగా అమలులోకి వస్తే ప్రజల జీవన ప్రమాణాలు చాలా మెరుగవుతాయి. ఆచరణలో ఇవన్నీ ఎలా సాధ్యపడతాయో వేచి చూడాలి. ప్రజల జేబులను నేరుగా తాకే అత్యంత ప్రధానమైన అంశం ఆస్తిపన్ను. ఇప్పటివరకు ఉన్న




వార్షిక అద్దె విలువ పద్ధతిని మార్చబోతున్నారు. ఆస్తి మార్కెట్ విలువ ఆధారిత పన్ను విధానం వైపు వెళ్లాలని నిర్ణయించారు. ఇక్కడే సాధారణ మధ్యతరగతి మనిషిలో పెద్ద అనుమానాలు మొదలవుతాయి. ఇరవై ఏళ్ల క్రితం శివారు ప్రాంతాలలో కొన్న ఇళ్ల విలువ ఇప్పుడు కోటికి చేరింది. కానీ ఆ యజమాని ఆ ఇల్లు అమ్మలేదు లేదా అద్దెకు ఇవ్వలేదు. అందులోనే తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. అంటే పెరిగిన విలువ అతని చేతిలోకి నేరుగా వస్తున్న నగదు కాదు. విశ్రాంత ఉద్యోగులు స్థిర ఆదాయం లేని కుటుంబాలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుంది. కాగితం మీద ఇళ్ల విలువ పెరుగుతుంది కానీ పన్ను మాత్రం జేబులోని సొమ్ముతో కట్టాలి. సొంతింట్లో నివసించే సామాన్యులకు వృద్ధులకు ఎలాంటి రక్షణ లభిస్తుందో ప్రభుత్వం స్పష్టం చేయాలి. అప్పుడే ఈ విధానంపై ప్రజలకు భరోసా కలుగుతుంది. పన్ను చెల్లింపులలో పారదర్శకత ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆస్తిపన్ను నీటి బిల్లు పారిశుధ్య ఛార్జీలను ఒకే సమగ్ర బిల్లులోకి మార్చాలని చూస్తున్నారు. ఇది చెల్లింపుల పరంగా కొంచెం సౌకర్యంగా అనిపించినా అసలు భారం ఎంతనేది ముఖ్యం. ఉదాహరణకు నూట ఇరవై రూపాయల పన్ను ఏడాదికి క్రమంగా పెరుగుతూ వెళ్తుంది. అసలు ఆస్తి విలువను అధికారులు ఎలా లెక్కిస్తారనేది పెద్ద ప్రశ్న. తప్పుడు లెక్కలు వేస్తే సామాన్యుల బతుకులు మరింత భారంగా మారుతాయి. అలాంటి తప్పులను సరిదిద్దేందుకు ప్రత్యేక యంత్రాంగం ఉండాలి. సాధారణ ప్రజలు తమ సమస్యలను సులభంగా పరిష్కరించుకునే మార్గం కావాలి. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా ఎలాంటి యుటిలిటీ కనెక్షన్లు ఇవ్వరని నిబంధనలు తెస్తున్నారు. అక్రమ కట్టడాలను అడ్డుకోవడం మంచిదే అయినప్పటికీ పత్రాల సమస్యలు ఉన్నవారికి ఇబ్బందులు వస్తాయి. దశాబ్దాల నాటి పాత ఇళ్ల యజమానులకు ఎలాంటి వెసులుబాట్లు కల్పిస్తారో చూడాలి. నగరంలో అధికారాలు వికేంద్రీకరణ జరిగినప్పటికీ జవాబుదారీతనం మరింతగా పెరగాలి. వార్డు స్థాయిలలో పాలన సాగుతుందని అధికారులు ప్రకటిస్తున్నారు. అదే సమయంలో కొత్త సమన్వయ సంస్థలు నగరంలో పుట్టుకొస్తున్నాయి. డ్రైనేజీ సమస్య వస్తే ఎవరిని ప్రశ్నించాలో స్పష్టత లేదు. రోడ్లు పాడైపోతే నేరుగా ఎవరిని నిలదీయాలో ప్రజలకు తెలియాలి. సమన్వయం పేరుతో బాధ్యతను అధికారులు ఒకరిపై ఒకరు నెట్టేయకూడదు. మేయర్ కార్పొరేటర్ల పాత్ర ఏపాటిదో ప్రజలకు వివరించాలి. సేవలు మారకుండా సామాన్యులపై ఆర్థిక భారం మాత్రమే పెరిగితే ఈ కొత్త వ్యవస్థ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుంటుంది. సీయూఆర్ ఈ నిజంగానే నగర సమస్యలకు అద్భుతమైన మందు కావాలి. అంతేకాని సామాన్యుడికి మరో పెద్ద సమస్యగా అస్సలు మారకూడదు. ప్రజల కష్టాలు తీరినప్పుడే ఈ సంస్కరణలన్నీ సార్థకతను సంతరించుకుంటాయి. లేదంటే ఈ భారీ వ్యూహం నిరుపయోగంగా మారుతుంది.

# సిద్ధిపేటలో 100 ఎకరాల భూకబ్జా!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. గులాబీ పార్టీ నాయకుల మధ్య జరుగుతున్న అంతర్గత పోరు బహిరంగ రహస్యంగా మారింది. సిద్ధిపేట నియోజకవర్గంలో వంద ఎకరాల నిషేధిత భూముల బదిలీ వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ భూ కబ్జా ఆరోపణలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మాజీ మంత్రి హరీశ్ రావు మీద ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేశాయి. కుటుంబ సభ్యుల మధ్య ఉన్న విభేదాలు బయటపడటంతో ప్రత్యర్థులకు మంచి అస్త్రం దొరికినట్లయింది. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఈ పరిణామాలు రాబోయే ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. సాధారణ ప్రజలు సైతం ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. నాయకుల ఆరోపణలు ప్రత్యారోపణలతో సోషల్ మీడియా హోరెత్తిపోతోంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు ఎటు దారితీస్తాయో తెలియని సందిగ్ధత నెలకొంది. తాను చేసిన ఆరోపణల వెనుక పక్కా ఆధారాలు ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. హరీశ్ రావు తన తండ్రి పేరు మీదకు అక్రమంగా భూములు మార్చుకున్నారని గట్టిగా వాదించారు. దమ్ముంటే ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో జరిగిన అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. గుంపు మేస్త్రీ గుంటనక్క రెండు పాత్రలు ఒక్కరేనని ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత పార్టీ నేతలపైనే ఇలాంటి గంభీరమైన విమర్శలు చేయడం రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ఒకప్పుడు కుటుంబం అంతా కలిసి నడిచిన నాయకులు ఇప్పుడు పరస్పరం విమర్శలు చేసుకోవడం గమనార్హం. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ వెల్లువెత్తుతోంది. ఈ వివాదం పార్టీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది. రాష్ట్రంలో బ్లాక్ మెయిలర్ల సంఘం అనే కొత్త చర్చను కవిత తెరపైకి తెచ్చారు. అలాంటి సంఘం ఏర్పాటు చేస్తే సీఎం రేవంత్ రెడ్డి దానికి అధ్యక్షుడిగా ఉంటారని ఎద్దేవా చేశారు. సమాచార హక్కు చట్టాన్ని అడ్డుపెట్టుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించారని ఆరోపించారు. ఈ మార్గం ద్వారా వేల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారని సంచలన నిజాలు బయటపెట్టారు. అసెంబ్లీ వేదికగా రేవత్ రెడ్డి తనను తాను గొప్ప వ్యక్తిగా ప్రాజెక్ట్ చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఆయన పేరు చెబితేనే బెదిరింపులు దందాలు కబ్జాలు ప్రజలకు గుర్తుకు వస్తాయని ఎత్తిచూపారు. తాను చాలా పవిత్రమైన వ్యక్తిగా బిల్డప్ ఇస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఈ విమర్శలు రాష్ట్రంలో ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీ నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తోంది. ఈ పరిణామాలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. రాజకీయ నాయకుల స్వార్థపూరిత రాజకీయాల వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారం కోసం పదవుల కోసం ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని యువత తీవ్రంగా మండిపడుతోంది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ఇప్పుడు బయటపెట్టడం కేవలం రాజకీయ లబ్ధికోసమే అని అర్థమవుతోంది. సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు నాయకుల తీరును తీవ్రంగా తప్పుబడుతున్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చాల్సిన నాయకులు పరస్పర దూషణలతో కాలం వెళ్లదీస్తున్నారు. నిరుద్యోగ సమస్య రైతు సమస్యలు పక్కన పెట్టి వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ తంతు ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన తద్ధం చెబుతారని హెచ్చరిస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా సంక్షేమం పట్టించుకోవడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది. యువత ఈ రాజకీయ నాటకాలను గమనించి సరైన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. మార్పు కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. భవిష్యత్తులో ఈ వివాదం ఎటువైపు దారితీస్తుందనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పార్టీలకతీతంగా నాయకులు అవినీతికి పాల్పడుతున్నారనే నిజం ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోంది. ఆధారాలతో సహా బయటపడుతున్న ఈ నిజాలు రాజకీయ వ్యవస్థలోని డొల్లతనాన్ని ఎత్తిచూపుతున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందా లేదా రాజకీయ ఒత్తిళ్లతో నీరుగారిపోతుందా చూడాలి. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తున్న నాయకులకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయం. రాబోయే కాలంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉంది. ఇలాంటి అవినీతి పరులను రాజకీయాల నుండి బహిష్కరించే దిశగా అడుగులు పడాలి. నిజాయితీ గల నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని అందరూ కోరుకుంటున్నారు. మార్పు మనతోనే మొదలు కావాలనే సత్యాన్ని అందరూ గ్రహించాలి



# రియల్ ఎస్టేట్‌లో వేల కోట్లు సంపాదించేవాడిని..!



**మొదటిపేజీ తరువాయి**

కనిపించాయని వివరించారు. ఆనాడు తాను రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని విడిచిపెట్టకుండా అలాగే కొనసాగించి ఉంటే ఈపాటికి వేల కోట్ల రూపాయల సంపదను సులభంగా ఆర్జించి ఉండేవాడినని పేర్కొన్నారు. రాజకీయ నాయకుడిగా ఉండటం వల్లనే తనపై కొందరు కావాలనే నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో తాను రియల్ ఎస్టేట్ రంగంలో చేసిన వ్యాపార అనుభవాన్ని ఆయన చాలా స్పష్టంగా గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌లోని కోకాపేట, పుప్పాలగూడ, మంచిరేవుల ప్రాంతాలు భవిష్యత్తులో అత్యంత కీలకమైన వాణిజ్య కేంద్రాలుగా మారుతాయని తాను చాలా ముందే పసిగట్టానని చెప్పారు. ఆ ప్రాంతాల్లో అప్పట్లో భూముల ధరలు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపారు. కానీ ఆ భూముల విలువ భవిష్యత్తులో వేల రెట్లు పెరుగుతుందని తాను ముందుగానే గమనించానని వివరించారు. ఎవరూ ఊహించని విధంగా ఆ ప్రాంతాలు నేడు అత్యంత ఖరీదైన గోల్డ్ మైన్ లాంటి ప్రాంతాలుగా మారాయని పేర్కొన్నారు. తాను కనుక రియల్ ఎస్టేట్ రంగం నుంచి బయటకు రాకుండా ఉండి ఉంటే ఈరోజు ఈ ప్రాంతాల ద్వారా భారీగా లబ్ది పొంది ఉండేవాడినని స్పష్టం చేశారు. కేవలం వ్యాపారం మీద దృష్టి పెట్టి ఉంటే ఈపాటికి రాష్ట్రంలోనే అత్యంత సంపన్నులలో ఒకడిగా నిలిచేవాడినని వెల్లడించారు. పదవులు, డబ్బు మీద ఉన్న వ్యామోహంతో తాను రాజకీయాల్లోకి రాలేదని మరోసారి తేల్చి చెప్పారు. తన రాజకీయ ప్రయాణం గురించి మాట్లాడుతూ తాను జడ్పీటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని వివరించారు. చిన్న స్థాయి నుంచి స్వయంకృషితోనే ఈ ఉన్నత స్థానానికి చేరుకున్నానని గర్వంగా చెప్పారు. తనకు దేవుడు ఇప్పటికే అన్ని రకాల సౌకర్యాలను ఇచ్చాడని తెలిపారు. తన జీవితంలో పదవులు అనుకోకుండా వచ్చాయే తప్ప వాటి కోసం తాను ఎప్పుడూ పాకులాడలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పారు. తనతో పాటు నడిచేవారికి, నమ్ముకున్నవారికి ఎప్పుడూ మంచి చేయాలనే చూశానని తెలిపారు. ఎవరికీ ఎలాంటి చెడు చేయాలనే ఆలోచన తనకు ఎన్నడూ రాలేదని వెల్లడించారు. కొందరు రాజకీయ లబ్ది కోసం తనపై రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ లేనిపోని నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి నిరాధార ఆరోపణలను తాను ఏమాత్రం లెక్కచేయబోనని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ పారదర్శకమైన జీవితాన్నే గడిపానని రాష్ట్ర ప్రజలకు మరోసారి గట్టిగా భరోసా ఇచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రియల్ ఎస్టేట్ రంగం, భూముల వ్యవహారాలు, అభివృద్ధి ప్రాజెక్టుల తీరుపై ప్రతిపక్షాలు రకరకాల విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తన గత వ్యాపార అనుభవాల గురించి మాట్లాడటం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. నగరంలో రియల్ ఎస్టేట్ రంగం ఎలా పుంజుకుందో ఆయన తన సొంత ఉదాహరణలతో వివరించారు. తాను ఏనాడూ పదవుల కోసం ఆశపడలేదని మరోసారి గుర్తుచేశారు. కమీషన్ల కోసం ఆశపడే వ్యక్తి అయితే తాను ఈ స్థాయికి వచ్చేవాడినే కాదని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని పునరుద్ఘాటించారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. తమపై వస్తున్న పనికిరాని విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ వ్యాపార చర్చలు రాబోయే రోజుల్లో రాజకీయంగా మరింత దూమారం రేపే అవకాశం ఉంది. తన నిజాయితీని నిరూపించుకోవడానికి ఎలాంటి విచారణకైనా తాను సిద్ధంగా ఉన్నానని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. తాను ఎక్కడా తప్పు చేయలేదని, భయపడాల్సిన అవసరం అసలే లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తాము తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలను ఇస్తాయని ధీమా వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని మరోసారి గుర్తుచేశారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విమర్శకులు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతుతో తమ ప్రయాణం విజయవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత పారదర్శకంగా మారుస్తామని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోనని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల విమర్శలను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతామని తేల్చి చెప్పారు. ఈ అసెంబ్లీ ప్రసంగం ద్వారా తనపై వస్తున్న అన్ని రకాల దుష్ప్రచారాలకు ఆయన పూర్తిస్థాయిలో చెక్ పెట్టారు.

# కాంగ్రెస్ మెడలు వంచుతాం..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఏబీవీపీ కార్యకర్తల మీద జరిగిన పోలీసుల లాఠీచార్జ్ ఘటన తెలంగాణ రాజకీయాలలో తీవ్ర సంచలనం సృష్టించింది. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి విద్యార్థికి ఉంటుంది. కానీ పాలకులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి పోలీసు బలగాలను అడ్డుపెట్టుకోవడం దారుణం. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు అత్యంత పాశవికంగా ప్రవర్తించారు. కాళ్లు చేతులు విరిగేలా గొడ్డును బాదినట్లు కొట్టడం వల్ల ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్యాల రాకేష్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తోటి విద్యార్థి నాయకులు సమయస్ఫూర్తితో వ్యవహరించి అక్కడికక్కడే సీపీఆర్ చేయకపోతే ప్రాణాలకే ముప్పు వాటిల్లేది. ఈ అమానుష ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యక్రమాలకు రెడ్ కార్పెట్ పరిచే పోలీసులు ప్రశ్నించే గొంతులపై మాత్రం లాఠీలు ఝుళిపించడం ఏమాత్రం సహించరాని నేరం. కాలేజీ యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయంలో సర్టిఫికెట్లు చేతికి అందకపోవడం వల్ల యువత ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. మంచి ఉద్యోగాలు రాక డిగ్రీలు పూర్తి చేసిన వారు సైతం రోజూ అడ్డాకూలీలుగా మారుతున్న దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. ప్రభుత్వ విద్యా రంగాన్ని గాలికొదిలేసి కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్న జీవో నంబర్ తొమ్మిదిని తక్షణమే రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేస్తోంది. రోడ్ల మీదకు వచ్చి హక్కుల కోసం పోరాడుతున్న వారిని అణచివేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కోసం సుమారు మూడు వేల కోట్ల రూపాయల అవసరం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను మానసిక క్షోభకు గురిచేస్తున్నాయి. పరీక్షలకు అనుమతించకుండా కాలేజీల గేట్ల బయటే నిలబెట్టడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారిపోయాయి. నిస్సహాయులైన విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలను తలచుకుని కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ సంక్షోభం నుంచి వారిని బయటపడేయాల్సిన ప్రభుత్వం నిద్రమత్తు వీడకుండా వ్యవహరిస్తోంది. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి లోకం పెద్దఎత్తున కదిలి వస్తోంది. పోలీసుల దాడుల్లో గాయపడిన క్షతగాత్రులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడంలో కూడా యంత్రాంగం విఫలమైంది. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదే అని ప్రతిపక్ష నేతలు గట్టిగా హెచ్చరిస్తున్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని బండి సంజయ్ అన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారనే కఠిన సత్యాన్ని పాలకులు ఇప్పటికైనా గ్రహించాలి. పోలీసు బలప్రయోగంతో ఉద్యమాలను ఎప్పటికీ ఆపలేరని గత చరిత్ర ఎన్నోసార్లు నిరూపించి చూపింది. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకుని రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని ఎండగడుతూ ప్రతి గడపకూ నిజాలు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల పక్షాన నిలబడి ప్రభుత్వ మెడలు వంచే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. యువత చైతన్యవంతమైతే ప్రభుత్వాలు కూలిపోతాయనే చారిత్రక సత్యాన్ని కాంగ్రెస్ నాయకులు మర్చిపోకూడదు. ఈ సమస్యాత్మక అంశంపై ఇప్పటివరకు విద్యార్థి సంఘాల ప్రతినిధులు పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకపోయింది. ప్రభుత్వ పెద్దల నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతోనే ఆందోళనలు ఉధృతం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాలకుల అహంకార ధోరణి కారణంగానే శాంతియుత నిరసనలు కూడా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. యువత ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై వేటు వేయాలి. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పాలకులకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పోరాటంలో ప్రాణాలు కోల్పోయే స్థితికి చేరుకున్న విద్యార్థి నాయకులకు అందరూ మద్దతుగా నిలవాలి. రాబోయే రోజుల్లో ఈ ఉద్యమం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలకు దారితీసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. యువ శక్తి ఒక్కటైతే ఎలాంటి ప్రభుత్వమైనా తలవంచక తప్పదనే సత్యం మళ్లీ రుజువు కానుంది.





## తెలంగాణ అసెంబ్లీకి ఒకరోజు పొడిగింపు..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను ప్రభుత్వం మరో రోజు పొడిగించింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సమావేశాలు ముగియాల్సి ఉన్నా.. ఒక రోజు అదనంగా కొనసాగించాలని నిర్ణయించింది. దీంతో బుధవారం కూడా అసెంబ్లీ సమావేశం కానుంది. ఆదివారం, సోమవారం, మంగళవారం అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. ఈ మూడు రోజుల విరామం తర్వాత బుధవారం సభ తిరిగి ప్రారంభం కానుంది. బుధవారం ఎల్‌నినో అంశంపై అసెంబ్లీలో చర్చ జరగనుంది. అనంతరం సభ వాయిదా పడనుంది.


**మంగళవారం సీఎం రేవంత్ కీలక భేటీ**

ఇదిలా ఉంటే.. ఈనెల 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. 22A భూముల అంశంపై మంత్రులతో సీఎం చర్చించనున్నట్లు సమాచారం. 22A జాబితాలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై విచారణకు ఆదేశించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మంగళవారం జరిగే మంత్రుల సమావేశంలో 22A భూముల అంశంపై ప్రభుత్వ వైఖరిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. విచారణకు ఆదేశించాలా? ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో చర్చించనున్నట్లు సమాచారం. దీంతో 22A అంశంపై ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయంపై ఆసక్తి నెలకొంది.


# మాక్ అసెంబ్లీ.. కేసీఆర్ హాజరు అవ్వరా?

**మొదటిపేజీ తరువాయి**

ఆయన అసెంబ్లీ సమావేశాల వైపు కన్నెత్తి చూడటం లేదనే వాదన బలంగా వినిపిస్తోంది. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేత ఇలా వెనకడుగు వేయడం సరైన పద్ధతి కాదని ప్రత్యర్థులు ఎండగడుతున్నారు. సరిగ్గా ఇదే సమయంలో తెలంగాణ భవన్ కేంద్రంగా జరిగిన మాక్ అసెంబ్లీ రాజకీయ వర్గాల్లో కొత్త రగడకు కారణమైంది. అసలు అసెంబ్లీకి వెళ్లడానికి జంకే కేసీఆర్ సొంత పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ డూప్లికేట్ సభకు మాత్రం ఎందుకు హాజరు కాలేదనే ప్రశ్న ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పార్టీ శ్రేణుల్లో జోష్ నింపడానికి ఈ వేదిక ఉపయోగపడినప్పటికీ కేడర్ నుంచి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితం కావడం రాజకీయంగా పెద్ద దుమారం రేపింది. ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొనే ధైర్యం లేకనే ఆయన ఇలాంటి పబ్లిక్ షోలకు దూరంగా ఉంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వాస్తవానికి కేసీఆర్ గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా శాసనసభ సమావేశాలకు చాలా తక్కువ రోజులు మాత్రమే హాజరయ్యేవారనే పాత రికార్డులను ప్రత్యర్థి పార్టీలు ఇప్పుడు బయటికి తీస్తున్నాయి. సభలో ప్రజా సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నప్పటికీ కేసీఆర్ కేవలం రాజకీయ వ్యూహాల కోసమే ఇలాంటి నాటకాలకు తెరలేపుతున్నారని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. మాక్ అసెంబ్లీలో కేసీఆర్ స్వయంగా పాల్గొని ఉంటే కార్యకర్తలలో నూతనోత్సాహం వచ్చి ఉండేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం రిమోట్ కంట్రోల్ ద్వారా పార్టీని నడిపించే ప్రయత్నం చేయడం వల్ల ప్రజల్లో విశ్వసనీయత క్రమంగా తగ్గిపోతుందనే హెచ్చరికలు కూడా వినిపిస్తున్నాయి. కేసీఆర్ మౌనం వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటనే దానిపై సోషల్ మీడియాలో రకరకాల చర్చలు జోరుగా సాగుతున్నాయి. మాక్ అసెంబ్లీ నిర్వహణ ద్వారా గులాబీ బాస్ ప్రత్యర్థులకు రాజకీయంగా గట్టి కౌంటర్ ఇవ్వాలని భావించినప్పటికీ ఆ వ్యూహం బెడిసికొట్టింది. బయట డూప్లికేట్ సభలు నిర్వహించడం సులభమే అయినప్పటికీ ప్రజాస్వామ్యబద్ధమైన అసెంబ్లీలో మాట్లాడే దమ్ము లేకనే ఈ నాటకం ఆడుతున్నారని విపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి. గత ఎన్నికల్లో సుమారు ముప్పై తొమ్మిది స్థానాలను మాత్రమే గెలుచుకున్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు కేడర్‌ను కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతోంది. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే కేసీఆర్ సభను బహిష్కరిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. సొంత పార్టీ సమావేశాలకు మాత్రమే పరిమితమయ్యే గులాబీ బాస్ ఇలాంటి పెద్ద పబ్లిక్ షోల విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఒకవేళ కేసీఆర్ మాక్ అసెంబ్లీకి వచ్చి ఉంటే విమర్శల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన సన్నిహితులు భావించి ఉంటారు. ప్రజల మధ్య ఉండాల్సిన నాయకుడు ఇలా ఫాంహౌస్‌కు పరిమితం కావడం పార్టీ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని రాజకీయ పరిశీలకులు గట్టిగా నమ్ముతున్నారు. పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేయాల్సిన సమయంలో అధినేత అందుబాటులో లేకపోవడం గులాబీ శిబిరంలో తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. గత పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించిన గులాబీ పార్టీ నేతలు ఇప్పుడు రోడ్డున పడి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అసెంబ్లీలో అధికార పార్టీ దూకుడును తట్టుకోలేకనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సస్పెన్షన్‌కు గురయ్యారని ఆ పార్టీ వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సస్పెన్షన్ బాధను ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతోనే ఈ మాక్ అసెంబ్లీ డ్రామాకు తెరతీశారని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. అయితే కేసీఆర్ స్వయంగా ఈ నాటకంలో భాగం కాకపోవడం వెనుక ఆయన అనారోగ్య కారణాలు ఉన్నాయని కొందరు సమర్థించే ప్రయత్నం చేస్తున్నారు. కారణం ఏదైనప్పటికీ కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరం కావడం గులాబీ పార్టీకి కోలుకోలేని దెబ్బగా మారుతోందనేది కాదనలేని వాస్తవం. ఎన్నికల ఫలితాలు వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ గులాబీ బాస్ ఇంకా వైఫల్యాల నుంచి తేరుకోలేకపోవడం పార్టీ శ్రేణులను కలవరపెడుతోంది. ఇలాంటి విచిత్ర రాజకీయ పరిణామాలు తెలంగాణ ప్రజలను తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి.



# మంత్రి పొంగులేటికి ఎన్‌హెచ్ఆర్సీ షాక్



**మొదటిపేజీ తరువాయి**

స్టాట్యూటరీ అనుమతులు తీసుకోకుండా ఇంత పెద్ద ఎత్తున తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ, గనుల శాఖలు, హెచ్ఎండీఏ అధికారులు ఎందుకు నోరుమెదపలేదని కమిషన్ నిలదీసింది. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ వ్యవహారంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. కేంద్ర గనుల శాఖ కూడా ఎన్‌హెచ్ఆర్సీ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపి తక్షణ నివేదిక కోరింది. ఈ మొత్తం ఉదంతంలో ఎలాంటి చట్టపరమైన అనుమతులు లేకపోవడం అత్యంత విస్మయకరమైన నిజం. హెచ్ఎండీఏ అనుమతులు లేకుండా, కాలుష్య నియంత్రణ మండలి క్లియరెన్స్ పొందకుండానే రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పనులు ప్రారంభించింది. నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేసి పర్యావరణానికి తీవ్రమైన ముప్పు తెస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఈ ప్రాంతంలో పచ్చదనం కనుమరుగై బోసిపోయిన రాళ్లు మాత్రమే మిగులుతున్నాయి. స్థానిక నివాసితులు పీల్చే గాలి కూడా కలుషితమై రోగాల బారిన పడుతున్నారు. ఇన్ని జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడం వెనుక పెద్ద తతంగమే నడిచిందని విమర్శలు వస్తున్నాయి. కేవలం రాజకీయ పలుకుబడిని అడ్డుపెట్టుకుని నిబంధనలను కాలరాస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. బాధ్యులైన వారిని రక్షించడానికి కొందరు అధికారులు తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ మైనింగ్ వల్ల భూగర్భ జలాలు కూడా పూర్తిగా అడుగంటిపోయే ప్రమాదం పొంచి ఉందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్‌హెచ్ఆర్సీ తాజా ఆదేశాలతో ఈ వివాదం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఒక రాష్ట్ర మంత్రి కుటుంబానికి చెందిన సంస్థే నిబంధనలను ఉల్లంఘిస్తే సామాన్యుల పరిస్థితి ఏమిటని యువత ప్రశ్నిస్తోంది. చట్టం ముందు అందరూ సమానులే అనే నినాదం కేవలం మాటలకే పరిమితం అవుతోందని సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసులో న్యాయవాది రామారావు చూపిన తెగువను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. అధికార పక్షాన్ని ఎదురించి పోరాడటం సాధారణ విషయం కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే ఎనిమిది వారాలలోగా పూర్తి వివరాలతో కూడిన చర్యల నివేదికను సమర్పించాలని కమిషన్ గడువు విధించింది. స్థానిక నివాసితులను కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించడం ద్వారా నిజాలు నిగ్గుతేలుతాయని ఆశిస్తున్నారు. కేంద్ర గనుల శాఖ రంగంలోకి దిగడంతో ఈ విచారణ ఎలా సాగుతుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఈ కేసులో తదుపరి పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇమేజ్‌ను ఈ వివాదం తీవ్రంగా దెబ్బతీసే అవకాశం ఉంది. అధికారంలో ఉన్నామనే అహంకారంతో పర్యావరణాన్ని నాశనం చేస్తే ప్రజలు సహించరని ఈ ఘటన మరోసారి నిరూపించింది. కేంద్ర గనుల శాఖ అందించే నివేదిక ఆధారంగా ఎన్‌హెచ్ఆర్సీ ఎలాంటి తుది తీర్పు ఇస్తుందనే దానిపై అందరి దృష్టి నిలిచింది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై భారీ జరిమానా పడే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. అక్రమంగా తవ్విన మట్టి, ఖనిజాల విలువను లెక్కగట్టి రికవరీ చేయాలని డిమాండ్లు వస్తున్నాయి. చట్టాన్ని అతిక్రమించిన ఏ సంస్థకైనా ఈ తీర్పు ఒక హెచ్చరికలా నిలుస్తుందని భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి తవ్వకాలు జరగకుండా కఠినమైన చట్టాలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ పోరాటం ద్వారా ప్రజాస్వామ్యంలో చట్టం శక్తి ఏపాటిదో మరోసారి స్పష్టంగా నిరూపితమైంది.

## పేదల కార్డుల్లో పెద్దలెందరో..!



**మొదటిపేజీ తరువాయి**

స్థిరాస్తుల విషయంలో మూడున్నర ఎకరాల తరి , ఏడున్నర ఎకరాల మెట్ట భూమి ఉండాలి. కానీ ఈ నిబంధనలేవీ వైట్ రేషను కార్డుల జారీలో అమలు కావడం లేదు. అర్హులైన ప్రతి కుటుంబానికి వైట్ రేషన్ కార్డు జారీ చేస్తున్నామన్నది సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ వాదన. అర్హులైన వారికి ఇవ్వాల్సిందేనని, కానీ అర్హత లేనివారికి ఇవ్వడమే కరెక్టు కాదన్నది శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యాఖ్య. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోకాపేట్ గేటెడ్ కమ్యూనిటీల్లోని వారికీ వైట్ రేషను కార్డులు ఉన్నాయన్నది ఎమ్మెల్సీ భానుప్రసాద్ మాట. ఉచితాల పేరు మీద సంక్షేమ పథకాల ద్వారా ప్రజాధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదనేది హైకోర్టు కామెంట్. తెల్ల రేషన్ కార్డులపై ఇలాంటి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో శాసనమండలిలో శుక్రవారం ఈ ప్రస్తావన వచ్చింది. వైట్ రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే మంజూరు చేస్తున్నామని, భవిష్యత్తులో ఏపీఎల్ కుటుంబాలకు వేరే కార్డులను జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర జనాభా 3.55 కోట్లుగా ఉన్నట్టు కులగణన సర్వేలో తేలితే, అందులో 3.42 కోట్ల మందికి ప్రతి నెలా ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తున్నది. ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం పొందడానికి వైట్ రేషన్ కార్డు ప్రామాణికం. సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం పొందేందుకే ఇదే కీలకం. కానీ ఇన్‌కమ్ ట్యాక్స్ పేయర్లుగా ఉన్నా, గేటెడ్ కమ్యూనిటీల్లో నివసిస్తున్నా, లగ్జరీ కార్లలో తిరుగుతున్నా, ప్రభుత్వ ఉద్యోగులైనా.. ఇలాంటి వాళ్లందరికీ వైట్ రేషన్ కార్డులు ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో సంక్షేమ పథకాలకు సకాలంలో నిధుల విడుదల ఇబ్బందికరంగా మారింది. మరోవైపు బోగస్ లబ్ధిదారులు జాబితాల్లోకి ఎక్కడంతో ప్రజాధనం దుర్వినియోగమవుతున్నది. ఇదే అంశాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సైతం శుక్రవారం సభలో మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీఎల్, బీపీఎల్ కార్డులు వేర్వేరుగా ఉండేవని, ఇప్పుడు అలాంటి సిస్టమ్ తెస్తే అర్హులైన లబ్ధిదారులకు క్రమం తప్పకుండా లబ్ధి అందించే వీలు కలుగుతుందని, అర్హత లేనివారిని ఫిల్టర్ చేయడానికి అవకాశం ఉంటుందని సూచించారు. 'మీ సేవ' అప్లై చేసుకోవడమే ఆలస్యం.. అందరికీ కార్డులు అందుతున్నాయి' అంటూ వ్యాఖ్యానించారు. అర్హులకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అందించడంలో ఎలాంటి తప్పు లేదని, కానీ అనర్హులకు అందకుండా నియంత్రించాలన్నది మండలి చైర్మన్ సహా సభ్యుల అభిప్రాయం. మండలిలో శుక్రవారం రేషన్ కార్డులపై మాట్లాడిన పలువురు సభ్యులు ఈ అంశాన్నే ప్రస్తావించారు. రాష్ట్రంలో కేవలం 9 లక్షల కుటుంబాలకు మాత్రమే వైట్ రేషన్ కార్డులు లేవు. కానీ తలసరి ఆదాయం మాత్రం ప్రభుత్వ లెక్కల ప్రకారమే నాలుగున్నర లక్షలు దాటింది. ప్రభుత్వ ఉద్యోగులు 12 లక్షలు ఉన్నట్లు స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇంకోవైపు దాదాపు 11 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నారంటూ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. మరోవైపు కేంద్ర ఆర్థిక శాఖ లెక్కల ప్రకారం గతేడాది మార్చి నాటికే రాష్ట్రంలో ట్యాక్స్ పేయర్ల సంఖ్య 30 లక్షలు దాటింది. ఇన్ని రకాల అధికారిక గణాంకాలు ఉండగా రాష్ట్రంలో 96శాతం మందికి సన్న బియ్యం అందే అర్హత, దాదాపు 92% కుటుంబాలకు వైట్ రేషన్ కార్డు అర్హత ఎలా ఉంటుందనే దానికి మంత్రులు, అధికారుల నుంచి సమాధానం కరువైంది. ఈ నిబంధనల విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేస్తుందని మంత్రి ఉత్తమ్ కౌన్సిల్ వేదికగా చెప్పక తప్పలేదు. ప్రభుత్వం సరైన నియంత్రణ పాటించని కారణంగానే అనర్హులకు సైతం ఉచిత పథకాల ప్రయోజనం కలుగుతున్నదని, రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నదని, ప్రజాధనం దుర్వినియోగమవుతున్నదని హైకోర్టు పలు ఉదాహరణలతో ప్రభుత్వానికి చివాట్లు పెట్టడమే కాకుండా ఆవేదన వ్యక్తం చేసింది. పన్ను చెల్లింపుదార్ల కష్టార్జితాన్ని అనర్హులకు ప్రభుత్వం దోచిపెడుతున్నదని, కోటీశ్వరరులు సైతం ఉచితాలను అనుభవిస్తున్నారని, ఇది భవిష్యత్తు తరాలకు ప్రమాదకరంగా మారనున్నదని జస్టిస్ భీమపాక నగేశ్ వ్యాఖ్యానించారు. మొబైల్ సిమ్ కార్డు జారీ మొదలు అనేక అవసరాలకు ఆధార్ కార్డును అనుసంధానం చేస్తున్న టెక్నాలజీని వినియోగస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వేర్వేరు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల డేటాను, రేషన్ కార్డు వివరాలను ఇంటర్‌లింక్ చేసి ఫిల్టర్ చేయడంలో అధికారులు ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ప్రశ్నకు సమాధానం కరువైంది. మంత్రి ఉత్తమ్ చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే రాష్ట్రంలో 96శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిగానే నిర్ధారణ అవుతున్నది. మరోవైపు ఫోర్‌వీలర్స్, ట్యాక్స్ పేయర్ల సంఖ్య, తలసరి ఆదాయం.. వైట్ రేషన్ కార్డు నిబంధనలకు పొసగడం లేదు. ఇన్ని ఉన్నా అటు ప్రభుత్వం, ఇటు అధికారులు చోద్యం చూస్తున్నారనేది ప్రజాప్రతినిధుల సందేహం. గత ఆర్థిక సంవత్సరం (202425) రాష్ట్రంలో 30.57 లక్షల మంది ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ సమర్పించారు. వీరంతా ఆదాయ పన్ను పరిధిలోకి వచ్చేవారే. వీరిలో 17.56 లక్షల మంది జీరో పన్నుతో ఐటీ రిటర్న్ దాఖలు చేసినవారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణేష్ విగ్రహాలే మేలు

- కిస్మత్‌పూర్‌లో ఐదు కేంద్రాల్లో ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

కిస్మత్‌పూర్ పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడంతో పాటు వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణహితంగా నిర్వహించాలనే ఉద్దేశంతో నీరుడు పవన్ సాయి ఆధ్వర్యంలో మట్టి గణేష్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. కిస్మత్‌పూర్ డివిజన్ పరిధిలోని ఐదు ప్రాంతాల్లో సెప్టెంబర్ 13, 14 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు రసాయనాలు, ప్లాస్టర్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలను వినియోగించాలని వారు సూచించారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. సెప్టెంబర్ 13న ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు, సెప్టెంబర్ 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచితంగా మట్టి గణేష్ విగ్రహాలను ప్రజలకు అందజేయనున్నారు. కిస్మత్‌పూర్ డివిజన్‌లోని కాళికానగర్, ఆదర్శ్‌నగర్, అభ్యుదయనగర్, ప్రశాంత్‌నగర్, కిస్మత్‌పూర్ ప్రాంతాల్లో మొత్తం ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజలు తమకు సమీపంలోని పంపిణీ కేంద్రానికి వెళ్లి ఉచితంగా మట్టి గణేష్ విగ్రహాన్ని తీసుకుని పూజా కార్యక్రమాల్లో వినియోగించాలని నిర్వాహకులు కోరారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ధరణితో భూముల 'బందీ'

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ప్రజలకు తీవ్ర శాపంగా మారింది. అసెంబ్లీ వేదికగా ప్రస్తుత రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ పోర్టల్ లోపాలను ఎండగట్టారు. పేద రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను కూలంకషంగా వివరించారు. సుమారు యాభై ఐదు మాడ్యూళ్లతో ఈ వ్యవస్థను రూపొందించడం వల్ల అధికారులు ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పారు. ఒక మాడ్యూల్ నుండి మరొక మాడ్యూల్ కు దరఖాస్తులను మళ్లించి సామాన్యులను తీవ్ర వేదనకు గురిచేశారు. రికార్డుల ఆన్‌లైన్ నమోదులో భారీ తప్పిదాలు జరిగాయి. పట్టా భూములు సైతం నిషేధిత జాబితాలోకి చేరడంతో యజమానులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. అప్పట్లో మంత్రులు ఎమ్మెల్యేలు స్వయంగా కేసీఆర్ దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లినా ఎలాంటి స్పందన రాలేదు. అద్భుతమైన చట్టమంటూ ప్రచారం చేసుకున్నారు కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న నరకయాతనను పూర్తిగా విస్మరించారు. దీనివల్ల నిరుపేదలు భూములు అమ్ముకోలేక నానా అవస్థలు పడ్డారు. ధరణి పోర్టల్ తెచ్చిన తలనొప్పుల కారణంగా ఎంతోమంది రైతులు ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలానికి చెందిన కుంటా రాజేశ్ తన భూమిని విక్రయించాలని ప్రయత్నించారు. రికార్డుల్లో పేరు మారకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై రెండు వేల ఇరవై ఆగస్టు ఏడవ తేదీన బలవన్మరణానికి పాల్పడ్డారు. వికారాబాద్ జిల్లా పూడూరు ప్రాంతానికి చెందిన ఖలీల్ పాషా ఆరు ఎకరాల భూమి కొనుగోలు చేశారు. పోర్టల్ లోపాలతో రిజిస్ట్రేషన్ కాకపోవడంతో సంవత్సరాల తరబడి కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణలు చేశారు. విసిగిపోయి రెండు వేల ఇరవై జనవరి ముప్పై మొదటి తేదీన కలెక్టరేట్ ఆవరణలోనే ఆత్మహత్యాయత్నం చేశారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి నివాసి దళిత రైతు మద్దెల కృష్ణయ్య కూడా ఇదే బాట పట్టారు. విజయేందర్ రెడ్డి వద్ద కొన్న భూమిని తన పేరుపై మార్చమని చేసిన దరఖాస్తులు బుట్టదాఖలయ్యాయి. ఫలితం దక్కక రెండు వేల ఇరవై మూడు జనవరి పదిహేడవ తేదీన ఆ రైతు ప్రాణాలు విడిచారు. సామాన్యుల కంట కన్నీరు తెప్పించిన ఈ పోర్టల్‌లో సీక్రెట్ లాక్ అనే ప్రమాదకరమైన ప్రత్యేక వ్యవస్థ ఉండేది. ఒకరి భూమి వివరాలు మరొకరికి స్పష్టంగా కనిపించకుండా ఈ లాక్‌లను అత్యంత చాకచక్యంగా అమలు చేశారు. వేలాది ఎకరాల ప్రైమ్ ప్రాపర్టీల బదలాయింపులను బయటి ప్రపంచానికి తెలియకుండా గోప్యంగా ఉంచేందుకే దీనిని వాడారు. సాధారణ ప్రజల దరఖాస్తులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నప్పటికీ కొందరు అధికార పార్టీ నేతల సిఫార్సులతో క్షణాల్లో పనులు అయిపోయేవి. చట్ట నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి కేవలం వ్యక్తిగత పరిచయాలకు మాత్రమే పెద్దపీట వేశారు. అప్పట్లో మీడియాలో వచ్చిన కథనాలు ఈ అవినీతి బాగోతాలను బట్టబయలు చేశాయి. పేదల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వమే ఇలాంటి నిరంకుశ విధానాలను ప్రోత్సహించడం అత్యంత శోచనీయం. బాధ్యులైన నాయకులు ప్రజల క్షోభను కనీసం పట్టించుకోకుండా కేవలం కాలయాపన చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత పూర్తిగా మరుగైపోయి నియంత పోకడలు బరితెగించాయి. ధరణి లోపాల కారణంగా రైతులు తమ పిల్లల చదువులు పెళ్లిళ్లు వైద్య అవసరాల కోసం కూడా భూములు తాకట్టు పెట్టలేకపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి రోడ్డున పడ్డ కుటుంబాల సంఖ్య రాష్ట్రంలో వేలల్లో ఉంది. సొంత భూమి ఉండి కూడా నిరుపేదలుగా బతకాల్సిన దయనీయ పరిస్థితులు రైతన్నలకు ఎదురయ్యాయి. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నా నాటి ప్రభుత్వం ఏమాత్రం చలించలేదు. చట్టాన్ని సవరించేందుకు కనీస చొరవ చూపకుండా మొండివైఖరి ప్రదర్శించింది. తెలంగాణ సమాజం ఎంతో నమ్మితే ఆ అధికార ప్రతిపక్ష నేతలు ద్రోహం చేశారు. ప్రజాప్రతినిధుల హెచ్చరికలను బేఖాతరు చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడారు. తెలంగాణ ప్రజల అమాయకత్వాన్ని అడ్డం పెట్టుకుని భూముల దోపిడీకి పాల్పడ్డారు. ఈ అక్రమాల వెనుక ఉన్న అసలు నిజాలు బయటపడాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు. గడిచిన కాలంలో జరిగిన పెద్ద తప్పులను సరిదిద్దడం ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం. బాధితులకు అండగా నిలిచి వారి ఆస్తులకు పూర్తిస్థాయిలో చట్టపరమైన రక్షణ కల్పించేందుకు అధికార యంత్రాంగం వేగంగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దోపిడీని అడ్డుకోవడానికి ప్రస్తుత నాయకులు ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నారు. బాధితుల పక్షాన నిలిచి వారి భూముల హక్కులను తిరిగి ఇప్పించడమే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ధరణి స్థానంలో మెరుగైన ప్రత్యామ్నాయ రెవెన్యూ విధానాన్ని తీసుకువచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పారదర్శక పాలన అందించడమే ధ్యేయంగా అడుగులు పడుతున్నాయి. తప్పు చేసిన ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. రైతుల చెమట చుక్కలకు విలువ ఇస్తూ వారి ఆత్మగౌరవాన్ని కాపాడే బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుంది. క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతీ సమస్యను సమూలంగా పరిష్కరించడమే ధ్యేయంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక అధికారులను రంగంలోకి దింపింది. గత పదేళ్ల కాలంలో నష్టపోయిన ప్రతీ రైతు కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు. తెలంగాణ గడ్డపై పేదల భూములకు ఎలాంటి ముప్పు రాకుండా కాపాడటమే ఈ ప్రభుత్వ అసలు సిసలు విజయంగా నిలవనుంది. ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ముందుకు వెళ్తామని నేతలు భరోసా ఇస్తున్నారు.

# ఒకవైపు తల్లి.. మరోవైపు చిన్నారి.. సాయం కోసం ఎదురుచూపు





- తీవ్ర ఇబ్బందుల్లో జర్నలిస్టు గండమాల రోషయ్య కుటుంబం
- వైద్య ఖర్చులు భరించలేక దాతల సాయం కోరుతున్న జర్నలిస్టు రోషయ్య

**మహబూబాబాద్ జిల్లా**
**విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్.**

ఒకవైపు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కన్నతల్లి.. మరోవైపు ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారి.. వైద్య ఖర్చులు భరించలేక ఓ జర్నలిస్టు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంది. మహబూబాబాద్ జిల్లా కురవికి చెందిన జర్నలిస్టు గండమాల రోషయ్య కుటుంబం ప్రస్తుతం ఆపదలో ఉండగా, దాతలు మానవతా దృక్పథంతో స్పందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రోషయ్య కన్నతల్లి గత పది రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె వైద్య చికిత్సకు సుమారు రూ.లక్ష వరకు ఖర్చు అవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే సమయంలో రోషయ్య కుమార్తె ఆకస్మికంగా కిందపడటంతో ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఇలా ఒకేసారి తల్లి వైద్యం.. చిన్నారి చికిత్స భారంగా మారడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో వైద్య ఖర్చుల కోసం దాతల సహాయం కోరుతున్నారు.

**మానవతా హృదయంతో స్పందించండి.**

దాతలు తమకు తోచినంతగా రూ.100, రూ.500, రూ.1,000 లేదా సాధ్యమైన మొత్తాన్ని అందించి రోషయ్య కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నారు. మీ చిన్న సహాయం ఆ కుటుంబానికి పెద్ద భరోసాగా నిలుస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

**సహాయం కోసం ఫోన్ పే: 9542605358**
**పేరు: గండమాల రోషయ్య.**

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టులో కీలక ముందడుగు..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఆదిలాబాద్ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ (JUA) ప్రాజెక్టు పురోగతిపై న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుతో కలిసి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు మొత్తం ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ విమానాశ్రయ ప్రాజెక్టును వేగవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని నిర్ణయించారు. దీనికి తోడు జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌కు సంబంధించిన డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (DPR) , మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో పౌర విమానయాన మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు, దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు ఆదిలాబాద్ వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాంతమని కిషన్ రెడ్డి తెలిపారు.

## జడ్పీహెచ్ఎస్ నంది వనపర్తి స్కూల్ మండల స్థాయిలో గెలుపు

- వాలీబాల్ కబడ్డీ పోటీలలో ఘనవిజయం
- ప్రథమ బహుమతులు అందుకున్న విద్యార్థులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం

**విశాల భారతి ఇబ్రహీంపట్నం**




ఈనెల 9న ప్రారంభమైన అండర్ 14, అండర్ 17 మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు 9,10, 11 తేదీలలో యాచారం మండలం సమీపంలోని సెయింట్ గ్రోరియస్ పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ నంది వనపర్తి పాఠశాల విద్యార్థులు, జూనియర్ వాలీబాల్, సీనియర్ వాలీబాల్, కబడ్డీ క్రీడలలో మండల స్థాయి ప్రథమ బహుమతులు గెలుచుకున్నారు. మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలలో ప్రథమ బహుమతులు గెలిచినందుకు గర్వంగా ఉందని, పాఠశాలకు గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ శాస్త్రి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ ఆటల పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ పట్టుదల స్నేహభావం పెంపొందుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు తమ ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లకు కేటాయిస్తున్నారని, అందుకు క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధాన శైలిని అలవర్చుకోవచ్చని అన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు అందరూ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## ఎన్‌హెచ్–44పై ఘోర ప్రమాదం.. ప్రభుత్వ ఉద్యోగి దుర్మరణం

**గుర్తుతెలియని వాహనం ఢీకొని సయ్యద్ జహీరుద్దీన్ అహ్మద్ మృతి**

**రాజేంద్రనగర్, విశాల భారతి :**



శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి-44పై శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అగర్వాల్ ఎస్టేట్ సమీపంలో, పాత మదన్‌పల్లి తండా నుంచి సుమారు 200 మీటర్ల దూరంలో జరిగిన ఈ ప్రమాదంలో మహిళా, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్న సయ్యద్ జహీరుద్దీన్ అహ్మద్ (57) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సయ్యద్ జహీరుద్దీన్ అహ్మద్ తన నివాసం నుంచి శనివారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు షాద్‌నగర్ వైపు తన స్కూటీపై బయలుదేరారు. ఆయన ప్రయాణిస్తున్న స్కూటీని గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టింది. వాహనాన్ని అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా పోలీసులు భావిస్తున్నారు. వెనుక నుంచి వాహనం బలంగా ఢీకొనడంతో సయ్యద్ జహీరుద్దీన్ అహ్మద్ స్కూటీపై నుంచి రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగి సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గుర్తుతెలియని వాహనం అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న శంషాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం, డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంతో పాటు సమీపంలోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు. జాతీయ రహదారిపై ఆ సమయంలో ప్రయాణించిన వాహనాల వివరాలను సేకరిస్తూ ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. వాహనం, డ్రైవర్‌ను గుర్తించిన అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా, జాతీయ రహదారిపై వాహనాలను అధిక వేగంతో నడపడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, అప్రమత్తంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు.

# ఉచితం అనగానే ఎగబడ్డారు

**మొదటిపేజీ తరువాయి**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ఉచితంగా కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయడం తీవ్ర కలకలం రేపింది. ఒక డీలర్ ఉచితంగా కూల్‌డ్రింక్స్ పంపిణీ చేస్తున్నారనే సమాచారం సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ కావడంతో, వాటి కోసం జనం ఒక్కసారిగా భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర రద్దీ వాతావరణం నెలకొంది. అయితే, ఉచితంగా ఇస్తున్న ఈ కూల్‌డ్రింక్స్ బాటిళ్లను గమనించిన కొందరు వినియోగదారులు వాటి ఎక్స్‌పైరీ డేట్‌ను పరిశీలించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆ కూల్‌డ్రింక్స్ గడువు ఈ నెల 19వ తేదీతో ముగియనున్నట్లు (ఎక్స్‌పైర్ కానున్నట్లు) గుర్తించారు. గడువు ముగియడానికి కేవలం కొద్దిరోజుల సమయం మాత్రమే ఉండటంతో, ఇలా ఉచితంగా పంపిణీ చేయడం వెనుక ఉన్న ఉద్దేశంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# పటిష్ఠ పట్టణ పాలనకే క్యూర్ - 2026

హైదరాబాద్ నేడు తెలంగాణ అభివృద్ధికి గుండెకాయగా మారింది. జనాభా, ఉపాధి, పెట్టుబడులు, ఐటీ, లైఫ్ సైన్సెస్, స్టార్టప్ లు, గ్లోబల్ కంపెనీలు ఇలా అన్ని కీలక రంగాలు హైదరాబాద్ కేంద్రంగానే నడుస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మూడు కార్పొరేషన్ల పరిధిలో కలిపి సుమారు 1.30 కోట్ల మంది నివసిస్తున్నారు. ఇది రాష్ట్ర జనాభాలో దాదాపు మూడో వంతు. 1955లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం వచ్చినప్పుడు నగర జనాభా కేవలం 15 లక్షలు మాత్రమే. అప్పటి అవసరాల కోసం రాసిన ఒక పాత చట్టం ఏడు దశాబ్దాల తర్వాత మారిపోయిన నగరానికి సరిపోవడం లేదు. రవాణా, ట్రాఫిక్, నీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, విద్యుత్, పర్యావరణం, చెరువులు, విపత్తుల నిర్వహణ వంటి సమస్యలు మరింత సంక్లిష్టంగా మారాయి. అందుకే 1955 నాటి చట్టాన్ని రద్దు చేసి, ప్రస్తుత అవసరాలకు తగ్గ ఆధునిక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వం క్యూర్ బిల్లు2026ను తీసుకొచ్చింది. ఇది కేవలం మున్సిపల్ చట్టం కాదు, హైదరాబాద్ ను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేసే సమగ్ర పాలనా వ్యవస్థకు పునాది.



- సాగర్ వనపర్తి,
పొలిటికల్ అనలిస్ట్,
9100004402




హైదరాబాద్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన గ్రోత్ ఇంజిన్. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో కీలక వాటా హైదరాబాద్ నుంచే వస్తోంది. తెలంగాణ రైజింగ్ విజన్2047లో క్యూర్ ప్రాంతాన్ని ఆర్థిక అభివృద్ధికి కీలక కేంద్రంగా గుర్తించారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే లక్ష్యంలో హైదరాబాద్ పాత్ర కీలకం. అందుకే అభివృద్ధిని కేవలం రోడ్లు, భవనాలకు పరిమితం చేయకుండా ఆర్థిక, సామాజిక, పర్యావరణ, రవాణా, మౌలిక వసతుల అభివృద్ధిని ఒకే దిశలో తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఇదే క్యూర్ బిల్లు ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం నగరంలో రోడ్లను ఒక సంస్థ, నీటి సరఫరాను మరో సంస్థ, ప్రజా రవాణాను ఇంకో సంస్థ చూస్తున్నాయి. ప్రతి సంస్థకు తన పరిధి ఉన్నా వాటి మధ్య సమన్వయం లోపిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడమే క్యూర్ లక్ష్యం. వార్డు స్థాయిలో పాలన వికేంద్రీకృతంగానే ఉంటుంది. అదే సమయంలో నగరం మొత్తానికి సంబంధించిన కీలక అంశాలపై సమన్వయంతో నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ ఉంటుంది.ఈ సమన్వయం కోసం ముఖ్యమంత్రి అధ్యక్షతన క్యూర్ అపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్ ఏర్పాటు చేస్తారు. మున్సిపల్ శాఖ మంత్రి సభ్యుడిగా, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి కన్వీనర్ గా ఉంటారు. నగర అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక విధానాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు, వివిధ శాఖల సమన్వయంపై ఈ కౌన్సిల్ నిర్ణయాలు తీసుకుంటుంది. అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు క్యూర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పని చేస్తుంది. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి చైర్ పర్సన్ గా, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కన్వీనర్ గా ఉంటారు. మూడు కార్పొరేషన్ల కమిషనర్లు, పోలీస్ కమిషనర్లు, కలెక్టర్లు, నీటి సరఫరా, మెట్రో రైలు, ఆర్టీసీ, విద్యుత్, హైడ్రా సంస్థల అధికారులు ఇందులో ఉంటారు. మూడు నెలలకు ఒకసారి సమావేశమై నిర్ణయాల అమలును సమీక్షిస్తారు. నగరంలో చెరువులు, నాలాలు, పార్కులు, ఓపెన్ స్పేస్ లను కాపాడేందుకు హైడ్రాకు మరింత స్పష్టమైన చట్టబద్ధ అధికారాలు కల్పిస్తారు. ఫైర్ సేఫ్టీ తనిఖీలు, నిర్మాణ వ్యర్థాల నియంత్రణ బాధ్యతలను కూడా హైడ్రా సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటారు. విపత్తుల నిర్వహణ కోసం క్యూర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తారు. భారీ వర్షాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తులు వచ్చినప్పుడు వివిధ శాఖలు ఒకే ప్రణాళికతో పనిచేసేలా ఈ అథారిటీ చూస్తుంది. ముందస్తు సన్నద్ధత, సహాయక చర్యలు, పునరుద్ధరణపై సమగ్ర ప్రణాళిక రూపొందిస్తారు. ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం కోసం ఇంటెలిజెంట్ ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్ ను వినియోగిస్తారు. రోడ్ల తవ్వకాలలో సమన్వయం తప్పనిసరి చేస్తారు. ఒక సంస్థ వేసిన రోడ్డును మరో సంస్థ మళ్లీ తవ్వే పరిస్థితి రాకుండా యుటిలిటీ సంస్థలు పరస్పరం సమాచారం పంచుకోవాలి. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక క్లైమేట్ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తారు. నెట్ జీరో లక్ష్యాలు, క్లీన్ మొబిలిటీ, నీటి పునర్వినియోగం, గ్రీన్ ఎనర్జీ వంటి అంశాలపై ప్రత్యేక లక్ష్యాలు నిర్దేశిస్తారు. హైదరాబాద్ చారిత్రక వారసత్వాన్ని కాపాడటానికి క్యూర్ హెరిటేజ్ కమిటీ ఏర్పాటు చేస్తారు. చారిత్రక కట్టడాలను గుర్తించి జాబితా నిర్వహిస్తారు. అభివృద్ధి పనుల వల్ల వారసత్వ ప్రాంతాలకు నష్టం రాకుండా ముందుగానే పరిశీలన చేస్తారు. నగరంలో ప్రకటనలు, హోర్డింగుల నియంత్రణకు అడ్వర్టైజ్మెంట్స్ రెగ్యులేటరీ కమిటీని నోడల్ సంస్థగా నియమిస్తారు. దీనివల్ల అనుమతుల్లో స్పష్టత రావడంతో పాటు నగర సౌందర్యం, రహదారి భద్రత పెరుగుతుంది. ఆహార భద్రత కోసం ప్రత్యేక ఫుడ్ సేఫ్టీ, న్యూట్రిషన్ కమిటీ ఉంటుంది. మహిళల భద్రత కోసం జెండర్ ఆడిట్ లు నిర్వహిస్తారు. వీధి దీపాలు, ప్రజా ప్రదేశాల్లో భద్రత, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెడతారు. గిగ్ వర్కర్లు, వీధి వ్యాపారులు, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. డిజిటల్ పాలనకు బిల్లులో పెద్దపీట వేశారు. వివిధ సంస్థలు తమ డేటాను పరస్పరం పంచుకోవడం తప్పనిసరి చేస్తారు. ప్రజలు ఒక్కో సేవ కోసం ఒక్కో కార్యాలయానికి వెళ్లకుండా సింగిల్ పోర్టల్, సింగిల్ విండో విధానం తీసుకొస్తారు. ఆస్తి పన్ను, నీటి ఛార్జీలు, మురుగునీటి ఛార్జీలను ఒకే బిల్లులో చెల్లించే విధానం ఉంటుంది. సేవలను రియల్ టైమ్ లో పర్యవేక్షించేందుకు క్యూర్ స్మార్ట్ గవర్నెన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తారు. ఆస్తి పన్ను విధానంలో మార్పులు ప్రతిపాదించారు. ప్రస్తుతం ఉన్న అద్దె విలువ ఆధారిత విధానానికి బదులుగా ఆస్తి మూలధన విలువ ఆధారంగా పన్ను లెక్కిస్తారు. ప్రతి ఆస్తికి ప్రత్యేక ఐపీపీసీ నెంబర్ ఇస్తారు. యజమానులు స్వయంగా పన్ను అంచనా వేసుకునే సెల్ఫ్ అసెస్మెంట్ విధానం ఉంటుంది. పన్ను ఒక్కసారిగా పెరగకుండా ఏడాదికి పెరుగుదలపై పరిమితి విధిస్తారు. సకాలంలో పన్ను చెల్లించే వారికి రాయితీలు ఇస్తారు. వ్యాపార అనుమతులను సులభతరం చేయడానికి ఒకే సమగ్ర ట్రేడ్ లైసెన్స్ విధానం తీసుకొస్తారు. కొన్ని ప్రాంతాల్లో నైట్ ఎకానమీ జోన్లను ఏర్పాటు చేస్తారు. భవన నిర్మాణ అనుమతులు డిజిటల్ విధానంలో ఇస్తారు. నిర్ణీత సమయంలో అనుమతి ఇవ్వకపోతే డీమ్డ్ అప్రూవల్ విధానం అమలు చేస్తారు. కార్పొరేషన్ల ఆదాయం పెంచడానికి కొత్త మార్గాలు కల్పిస్తారు. నీటి సరఫరా, మురుగునీటి మౌలిక వసతుల అభివృద్ధికి కాపిటల్ డెవలప్మెంట్ ఛార్జీ వసూలు చేస్తారు. బకాయిల వసూళ్లకు ప్రత్యేక రికవరీ వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. అధికారాలతో పాటు జవాబుదారీతనానికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. పౌరులపై చర్యలు తీసుకునే ముందు నోటీసు ఇవ్వడం, విచారణకు అవకాశం కల్పించడం, అప్పీల్ చేసుకునే అవకాశం కల్పిస్తారు. ప్రభుత్వ సంస్థలు తమ ఆర్థిక నివేదికలు, సేవల వివరాలను తప్పనిసరిగా వెల్లడించాలి. మొత్తంగా క్యూర్ బిల్లు2026 కేవలం కొత్త చట్టం కాదు, మారుతున్న హైదరాబాద్ కు తగిన కొత్త పాలనా ఆలోచన. ఒకే నగరం, సమగ్ర ప్రణాళిక, సమన్వయ పాలన, వేగవంతమైన సేవలు అనే లక్ష్యంతో హైదరాబాద్ భవిష్యత్ అభివృద్ధికి ఇది కొత్త దిశ చూపనుంది.

## మైహోమ్ జ్యువెల్‌లో సొసైటీ పాలనపై నివాసితుల ఆగ్రహం



- కమిటీ తీరుకు వ్యతిరేకంగా ఓనర్ల నిరసన
- డీసీఓకు ఫిర్యాదు.. నిబంధనల ఉల్లంఘనపై ఆరోపణలు

సైబరాబాద్ - విశాల భారతి

మదీనగూడలోని మైహోమ్ జ్యువెల్ అపార్ట్ మెంట్ లో సొసైటీ పాలన వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ప్రస్తుత కమిటీ తీరును నిరసిస్తూ శనివారం పలువురు నివాసిత ఓనర్లు క్లబ్‌హౌస్ వద్ద ఆందోళన చేపట్టారు. సొసైటీ నిర్వహణలో నిబంధనలు పాటించడం లేదని, ఓనర్ల హక్కులకు భంగం కలిగిస్తున్నారని వారు ఆరోపించారు. మైహోమ్ జ్యువెల్ ఏర్పాటైన అనంతరం 2016 మంది ఓనర్లతో సొసైటీ ఏర్పాటైందని, పాలన సౌలభ్యం కోసం మెయింటెనెన్స్ కమిటీని ఏర్పాటు చేసుకున్నామని నివాసితులు తెలిపారు. అయితే ప్రస్తుత అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, కోశాధికారి కలిసి ఒక వర్గంగా వ్యవహరిస్తూ తమకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. సొసైటీకి సంబంధించిన కీలక నిర్ణయాల్లో అసలైన ఓనర్లకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని మండిపడ్డారు. సొసైటీలో యాజమాన్య హక్కులు లేని, సరైన కేవైసీ ధ్రువీకరణ పత్రాలు లేని 869 మందిని అనధికారికంగా సొసైటీ గ్రూపులో చేర్చారని వారు ఆరోపించారు. వారి ద్వారా నిర్ణయాలు తీసుకోవడం, బైలాస్‌ను తమకు అనుకూలంగా రూపొందించుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అసలైన ఓనర్ల సమక్షంలో సమావేశాలు నిర్వహించకుండా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు మెయింటెనెన్స్ నిధులను అనవసరంగా ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. 2016 మంది సభ్యులున్న సొసైటీలో కీలక నిర్ణయాలు తీసుకోవాలంటే కనీసం 20 శాతం మంది, అంటే సుమారు 400 మంది సభ్యుల హాజరు, మద్దతు అవసరమని నివాసితులు తెలిపారు. అయితే ఈ నిబంధనలను పట్టించుకోకుండా ప్రస్తుత కమిటీ వ్యవహరిస్తోందని విమర్శించారు. సొసైటీ వ్యవహారాల్లో పారదర్శకత లేకపోవడంపై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంపై జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు చేసినట్లు నివాసితులు తెలిపారు. అలాగే సదరు కమిటీపై గౌరవ న్యాయస్థానం స్టే ఆర్డర్ విధించిందని పేర్కొన్నారు. సొసైటీ అధ్యక్షుడు ఇమ్మడి రాజా, కార్యదర్శి పొట్లూరి శివకుమార్, సహకార్యదర్శి సుధీర్ సుద్దాల, కోశాధికారి సుబ్రహ్మణ్య గుప్తా తమ పదవులకు రాజీనామా చేసి, కొత్త కార్యవర్గం ఏర్పాటుకు సహకరించాలని వారు డిమాండ్ చేశారు. సొసైటీ పాలనపై నెలకొన్న వివాదానికి అధికారులు, న్యాయపరమైన ప్రక్రియ ద్వారా పరిష్కారం చూపాలని కోరారు.

## ‘ఢీ’ ఫేమ్ రాజు అరెస్టు

- పెళ్లి పేరుతో మోసం చేశాడంటూ యువతి ఫిర్యాదు

సైబరాబాద్ - విశాల భారతి



బుల్లితెర డ్యాన్స్ కార్యక్రమం ‘ఢీ’ ద్వారా గుర్తింపు పొందిన రాజు వివాదంలో చిక్కుకున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను మోసం చేశాడంటూ ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి రాజును అరెస్టు చేసినట్లు సమాచారం. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిసింది. పోలీసుల కథనం ప్రకారం.. మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో 28 ఏళ్ల యువతి బోటిక్ నిర్వహిస్తోంది. ఆమెకు ‘ఢీ’ ఫేమ్ రాజుతో పరిచయం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఆ పరిచయం క్రమంగా సన్నిహిత సంబంధంగా మారిందని సమాచారం. ఈ క్రమంలో రాజు తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని యువతి తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. రాజు మాటలను నమ్మిన యువతి అతడి అవసరాల కోసం వివిధ సందర్భాల్లో డబ్బులు ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఇలా విడతల వారీగా సుమారు రూ.12 లక్షల వరకు తీసుకున్నాడని ఆమె ఆరోపించినట్లు తెలుస్తోంది. కొంతకాలం పాటు పెళ్లి చేసుకుంటానని చెబుతూ వచ్చిన రాజు ఆ తర్వాత వివాహం విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు తప్పించుకునే ధోరణి ప్రదర్శించాడని యువతి పేర్కొన్నట్లు సమాచారం. దీంతో తాను మోసపోయానని భావించిన యువతి మియాపూర్ పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదులో పేర్కొన్న డబ్బుల లావాదేవీలు, రాజు ఇచ్చిన హామీలు, ఇద్దరి మధ్య జరిగిన పరిచయానికి సంబంధించిన అంశాల వివరాలు వాట్సాప్ లో ఆధారాలు లభించాయని మియాపూర్ సీఐ జయరామ్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా రాజును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## కారు అద్దానికి తగిలిందని బైక్‌ను వెంబడించి ఢీ!

- మాదాపూర్‌లో దారుణం.. భార్యాభర్తలకు తీవ్ర గాయాలు
- మాదాపూర్ పిఎస్‌లో కేసు నమోదు

సైబరాబాద్ - విశాల భారతి

కారు అద్దానికి బైక్ తగిలిందన్న కారణంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న భార్యాభర్తలను కారుతో వెంబడించి ఢీకొట్టిన ఘటన మాదాపూర్‌లో కలకలం రేపింది. ఈ ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. బోరబండ, మోతీనగర్‌కు చెందిన వ్యాపారి బొమ్మి రెడ్డి రాజశేఖర్‌రెడ్డి (44) ఈ నెల 7న మధ్యాహ్నం భార్య వసుంధరతో కలిసి రాయదుర్గం నుంచి మాదాపూర్ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. అయ్యప్ప సొసైటీ సమీపంలోని గోదావరి కట్స్ ఫ్రీ లెఫ్ట్ వద్దకు చేరుకున్న సమయంలో వారి బైక్ టాటా ఇండిగో కారు అద్దానికి తగిలినట్లు సమాచారం. దీంతో ఆగ్రహానికి గురైన కారు డ్రైవర్ కొంతదూరం వరకు బైక్‌ను వెంబడించి వెనుక నుంచి వేగంగా ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో రాజశేఖర్‌రెడ్డికి ఎడమ భుజం, మోచేయి, కాలికి తీవ్ర గాయాలు కాగా.. వసుంధరకు కుడి చెవి సమీపంలో, ఎడమ కాలికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో బైక్, మొబైల్ ఫోన్‌తో పాటు ముందున్న మరో కారుకు కూడా నష్టం వాటిల్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనపై రాజశేఖర్‌రెడ్డి ఈ నెల 9న మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మట్టి వినాయకుడితో సెల్ఫీ.. నగదు బహుమతులు

- మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభం
- సెప్టెంబర్ 26న లక్కీ డ్రా

శేరిలింగంపల్లి,విశాల భారతి




పర్యావరణ పరిరక్షణతో పాటు మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ నాయకుడు మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో ‘సెల్ఫీ వీడియో విత్ మట్టి వినాయకుడు’ కార్యక్రమాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రారంభించారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను పూజించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 14నుంచి 22 వరకు మట్టి వినాయకుడితో సెల్ఫీ వీడియో తీసి పంపించిన వారికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న లక్కీ డ్రా నిర్వహించనున్నారు. మొదటి బహుమతిగా రూ.35 వేలు, రెండో బహుమతిగా రూ.20 వేలు, మూడో బహుమతిగా రూ.15 వేలు నగదు అందించనున్నారు. మరో 10 మంది విజేతలకు ప్రెషర్ కుక్కర్లు అందజేస్తారు. తెలంగాణ బిల్డింగ్ ఫెడరేషన్ సలహాదారు మిరియాల రాఘవరావు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దామని మిరియాల ప్రీతమ్ పిలుపునిచ్చారు.

## స్కూటీ అదుపుతప్పి పంచాయతీ కార్యదర్శి తీవ్ర గాయాలు

- నల్లగండ్లలో ప్రమాదం.. చికిత్స పొందుతూ కన్నుమూత

**సైబరాబాద్ విశాల భారతి :** స్కూటీ అదుపుతప్పి కిందపడటంతో ఇంద్రేశం గ్రామ పంచాయతీ కార్యదర్శి కొమ్ము పోస్నెట్ దినకర్ (35) మృతి చెందారు. చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది.జేపీ కాలనీకి చెందిన దినకర్ శుక్రవారం ఉదయం పనిమీద స్కూటీపై నల్లగండ్లకు వెళ్లారు. తిరిగి వస్తుండగా మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఎస్సెన్ ఎలిగెన్స్ సమీపంలో స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే బీరంగూడలోని మహిమ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం 7 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తమ్ముడు కొమ్ము శుభాకర్ చార్లెస్ ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మధుయాష్కి గౌడ్‌కు శుభాకాంక్షలు

- ఏఐపీసీ చైర్‌పర్సన్‌గా నియామకంపై కాంగ్రెస్ నేతల అభినందనలు

సైబరాబాద్ - విశాల భారతి



ఏఐపీసీ చైర్‌పర్సన్‌గా నియమితులైన మధుయాష్కి గౌడ్‌కు మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. నగేష్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి మధుయాష్కి గౌడ్‌ను కలసి అభినందనలు తెలిపారు. మధుయాష్కి గౌడ్‌కు ఉన్న అనుభవం కాంగ్రెస్ పార్టీకి మరింత ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. దేశంలోని వృత్తి నిపుణులతో పార్టీ అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, వివిధ రంగాల్లో నిపుణులైన వారి నైపుణ్యాన్ని దేశ నిర్మాణంలో భాగస్వామ్యం చేసేందుకు ఆయన కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐపీసీ చైర్‌పర్సన్‌గా మధుయాష్కి గౌడ్ విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## సహాయ నిధి చెక్కుల పంపిణీ

**వాజేడు సెప్టెంబర్ 12: విశాల భారతి:** ములుగు జిల్లా వాజేడు మండలం పరిధి ,నాగారం చందుపట్ల గ్రామాలకు చెందిన వ్యక్తులు అనారోగ్యానికి గురై ఆసుపత్రికి వెళ్లి ఆర్థికంగా నష్టపోయిన యాలం హనుమంతరావు, వనపర్తి సృజనకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు మంజూరు అయ్యాయి నాగారం గ్రామానికి చెందిన యాలం హనుమంతరావుకు 1,50,500 రూపాయల చెక్కు మరో చెక్కు 1,47,000 చందుపట్ల గ్రామానికి చెందిన వనపర్తి సృజనకు 85 వేల రూపాయల చెక్కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విక్రాంత్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ అందించడానికి కృషిచేసిన పంచాయితీరాజ్ మరియు మహిళ శిశు సంక్షేమ మంత్రి సీతక్క కు అదే విధంగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కు కృతజ్ఞతలు తెలియజేశారు

## సీడ్ గణపతికి సీపీ రమేష్ అభినందన

- సైబరాబాద్ సీపీకి సీడ్ గణపతి అందజేసిన చిర్రా రవీందర్ యాదవ్

సైబరాబాద్ - విశాల భారతి




పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో చిర్రా రవీందర్ యాదవ్ చేపట్టిన సీడ్ గణపతి కార్యక్రమాన్ని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ అభినందించారు. వినాయక చవితి సందర్భంగా సీపీని కలిసి పర్యావరణహితంగా రూపొందించిన సీడ్ గణపతి విగ్రహాన్ని రవీందర్ యాదవ్ అందజేశారు.విగ్రహాల్లో విత్తనాలను పొందుపరిచి, నిమజ్జనం అనంతరం అవి మొలకెత్తి మొక్కలుగా ఎదిగేలా తయారు చేసినట్లు తెలిపారు. భక్తితో వినాయకుడిని పూజించడంతో పాటు ప్రకృతిని కాపాడాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందిస్తోందని సీపీ రమేష్ పేర్కొన్నారు. ఇలాంటి పర్యావరణహిత కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ‘‘భక్తితో గణపతిని పూజిద్దాం.. బాధ్యతతో ప్రకృతిని కాపాడుదాం’’ అని చిర్రా రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

## మాదాపూర్‌లో 64 గ్రాముల గంజాయి స్వాధీనం

- 14 ప్యాకెట్లుగా విక్రయానికి సిద్ధం.. యువకుడి అరెస్టు

సైబరాబాద్ - విశాల భారతి



సెప్టెంబరు 12: గంజాయి విక్రయిస్తున్న యువకుడిని మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని 64 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారంతో చందానాయక్ తండా ప్రాంతంలో తనిఖీలు చేపట్టగా హనుమకొండకు చెందిన కంజర్ల క్రాంతికుమార్ (22), ఎలక్ట్రీషియన్, అనుమానాస్పదంగా కనిపించాడు. అతడిని తనిఖీ చేయగా విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన 14 ప్యాకెట్ల గంజాయి లభించింది. ప్యాకింగ్, దాచేందుకు ఉపయోగించిన కవర్లతో కలిపి స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2,100 ఉంటుందని పోలీసులు తెలిపారు. విచారణలో నాగ్‌పూర్‌కు చెందిన గుర్తుతెలియని వ్యక్తుల నుంచి గంజాయిని తీసుకొచ్చి, చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి వినియోగదారులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు నిందితుడు వెల్లడించినట్లు పోలీసులు పేర్కొన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిపై ఎన్‌డీపీఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తుల వివరాలను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

# విద్యను కేంద్రీకరిస్తే ఊరుకోం

- ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందే.
- తరగతికో గది.. తరగతికో ఉపాధ్యాయుడు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు మైస. శ్రీనివాస్

మహబూబాబాద్ జిల్లా
విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్.



గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విద్యను బలహీనపరిచే విధంగా విద్యను కేంద్రీకృతం చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు మైస. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండేలా చర్యలు చేపట్టకుండా విద్యార్థులను దూర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు చేస్తే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మహబూబాబాద్‌లో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "తెలంగాణలో విద్యారంగ సంక్షోభం-సవాళ్లు-కర్తవ్యాలు" అనే అంశంపై చర్చా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మైస. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు కోరని కొత్త విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం కంటే, ఇప్పటికే గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలా బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యను కేంద్రీకృతం చేయడం వల్ల పేద, గ్రామీణ విద్యార్థులపై అదనపు భారం పడుతుందని, ముఖ్యంగా దూర ప్రాంతాల విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**ముందుగా ఉన్న పాఠశాలలను కాపాడాలి.**

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ తగిన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నా దానిని పరిష్కరించకుండా విద్యా విధానాల్లో మార్పులు తీసుకురావడం వల్ల విద్యార్థులకు నష్టం తప్ప మరేమీ ఉండదన్నారు.

ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక గది, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో వసతులు కల్పించకుండా, ఉపాధ్యాయులను నియమించకుండా కొత్త పాఠశాలల పేరుతో విద్యను కేంద్రీకృతం చేయడం వల్ల ప్రభుత్వ విద్య మరింత బలహీనపడుతుందని హెచ్చరించారు."ఉన్న పాఠశాలలకు కనీస వసతులు కల్పించకుండా కొత్త పాఠశాలల పేరుతో విద్యను కేంద్రీకృతం చేయడం ఎండమావిని చూసి నీరని భ్రమపడడమే. ముందు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి.. విద్యార్థుల హక్కులను కాపాడాలి" అని శ్రీనివాసులు ఘాటుగా వ్యాఖ్యానించారు.

**విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అడ్డుకోవాలి.**

ప్రభుత్వ విద్యను కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు, మేధావులు, రాజకీయ పక్షాలు ఒకే వేదికపైకి వచ్చి ప్రభుత్వ విద్య పరిరక్షణకు పోరాడాలని పిలుపునిచ్చారు. విద్యను ప్రైవేటు వ్యాపారంగా మార్చే విధానాలను అడ్డుకోవాలని, పేద-ధనిక తేడా లేకుండా ప్రతి విద్యార్థికి సమాన విద్యా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో అసమానతలను తొలగించేందుకు సమాన పాఠశాల విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యను బలహీనపరిచే ఏ నిర్ణయాన్నీ అంగీకరించేది లేదని, గ్రామీణ విద్యార్థుల విద్యా హక్కుల కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని మైస. శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లుట్ల, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) మాస్‌లైన్ నాయకులు కొత్తపల్లి రవి, ప్రజాస్వామ్య ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రాజు, విశ్రాంతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు బోనగిరి మధు, చైతన్య, మహేష్, ఎస్కే షబ్బీర్, ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్య మహబూబాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సి. రామలింగారెడ్డి, తెలంగాణ ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్య నాయకులు ప్రకాష్, లక్ష్మయ్య, భీముడు తదితరులు పాల్గొన్నారు.

## కామ సంజీవరావు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

- చుక్కమ్మ చిత్రపటానికి నివాళులు.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్:** తాళ్ల సంకీస గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కామ సంజీవరావు తల్లి చుక్కమ్మ ఇటీవల మృతి చెందడంతో కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. చుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చుక్కమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి గార్లపాటి వెంకట్ రెడ్డి, కురవి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్. రాజేందర్ కుమార్, కురవి మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఆవిరె మోహన్ రావు, వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ధరావత్ వీరన్న, డాక్టర్ కరుణాకర్, మోదుగులగూడెం సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్, నల్లెల్ల గ్రామ అధ్యక్షుడు బండి మల్లయ్య పాల్గొన్నారు. అలాగే సీరోలు మండల సీనియర్ నాయకులు భిక్షమయ్య, ప్రతాపని పుల్లయ్య, రుద్రారపు శ్రీనివాస్, వీరిశెట్టి ఉపేందర్, చెబెల్లి కోటేష్, సంగెం నాగరాజు, మీసాల వెంకన్న తదితరులు పాల్గొని చుక్కమ్మకు నివాళులర్పించారు.

## చౌటుప్పల్‌లో ఘనంగా పోషకాహార వారోత్సవాలు

- గర్భిణీ,బాలింత స్త్రీలు పోషకాహారం తీసుకోవాలని సూచించన
- బుడ్డ సురేష్ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్




**చౌటుప్పల్,విశాల భారతి:** మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు, 10వ సెంటర్ లో పోషకాహార వారోత్సవాలు ఘనంగా జరిగాయి. అంగన్వాడీ టీచర్ ముత్యాల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ బుడ్డ సురేష్ ముఖ్య అతిథిగా హాజరరై, అనంతరం వారు మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని అప్పుడే అర్యోగ్యానికి మరియు పిల్లల ఎదుగుదలకు దోహద పడుతుందని సూచించారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, పాలు, గుడ్లు, బెల్లం, మునగాకు, చిరుధాన్యాలు (మిల్లెట్స్), గోంగూర వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ భీమిడి మోహన్ రెడ్డి,ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

- ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి
- ఓయూ జేఏసీ నాయకులు జోగు నరేందర్




**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** ప్రభుత్వ భూమిని గురునానక్ కళాశాల యాజమాన్యం ఆక్రమించిందనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సుమారు ఐదెకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఈ విషయంపై దినపత్రికలలో వచాయి. రెవెన్యూ అధికారులు తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు మధ్య ప్రభుత్వ భూమి అని సూచించే బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే అధికారులు బోర్డులు ఏర్పాటు చేసిన మరుసటి రోజే అవి కనిపించకుండా పోవడం పలు అనుమానాలకు తావిచ్చింది. తాజాగా వరుస సెలవులను ఆసరాగా చేసుకుని అదే ప్రభుత్వ భూమిలో మళ్లీ నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను చేపట్టడంపై ఓయూ జేఏసీ నాయకుడు జోగు నరేందర్ అభ్యంతరం వ్యక్తం చేసి, పనులను అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు మాయమైన ఘటనపై, అలాగే ప్రభుత్వ భూమిలో తిరిగి నిర్మాణాలు చేపట్టడంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించడంతో పాటు ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం



**వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపు**

రాజేంద్రనగర్, విశాల భారతి :

రాజేంద్రనగర్ హనుమాన్‌సాగర్-పత్తికుంట గణేష్ నిమజ్జన ప్రాంతంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ సమావేశం శనివారం నిర్వహించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సంయుక్త కన్వీనర్ బొక్క బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అసెంబ్లీ కన్వీనర్ వై. శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాబోయే వినాయక చవితి ఉత్సవాలను సెప్టెంబర్ 14 నుంచి 25వ తేదీ అనంత చతుర్దశి వరకు ఘనంగా నిర్వహించేందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సూచించిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులకు పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్‌లోని గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు ఉత్సవాల్లో చురుగ్గా పాల్గొని సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో సూచించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అసెంబ్లీ సంయుక్త కన్వీనర్ గణేష్, కేంద్ర కమిటీ సభ్యులు దీపక్ యాదవ్, ఎన్. మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి పి. మల్లేష్ యాదవ్, కార్యాలయ కార్యదర్శి ఎస్. విజయకుమార్, వివిధ డివిజన్ల కన్వీనర్లు జి. బాబురావు, నరేష్ యాదవ్, వెంకట్‌రెడ్డి, మల్లేష్ చారి, అంజి, బొమ్మరాజు, నరసింహ, సాయినాథ్‌రెడ్డి, దేవేందర్, విజయ భాస్కర్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షులు మహేష్ యాదవ్, సందీప్ ముదిరాజ్, బండారి బాలకృష్ణ, ఈ. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంషాబాద్‌కు చెందిన బయతి శ్రీధర్‌ను శంషాబాద్ జోన్ ఇన్‌చార్జిగా ప్రకటించారు. సమావేశం అనంతరం రాబోయే గణేష్ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను నాయకులు, నిర్వాహకులు ఆవిష్కరించారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు సమష్టిగా సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## మట్టి గణపతితో భక్తి.. ప్రకృతికి రక్షణ




- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- టీఆర్ఎల్డీ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు సూడి అనిల్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా
విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్.

మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు సూడి అనిల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్‌లోని టీఆర్ఎల్డీ పార్టీ కార్యాలయంలో జిల్లా యువజన అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ అలీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల వినియోగంపై కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూనే ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల నీటిలోని జీవరాశులకు కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు సహజ మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. మట్టి విగ్రహాలతో భక్తికి ఎలాంటి లోటు లేకుండా పండుగను ఘనంగా నిర్వహించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. ప్రతి గ్రామం, పట్టణం, కాలనీలో మట్టి గణపతి విగ్రహాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు టీఆర్ఎల్డీ కార్యకర్తలు ముందుకు రావాలని కోరారు. జిల్లా యువజన అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ అలీ మాట్లాడుతూ గణపతిని భక్తి శ్రద్ధలతో పూజించడం మన సంప్రదాయమని, ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే ప్రకృతి, నీటి వనరులను కాపాడుకోవడం కూడా మన బాధ్యత అన్నారు. మట్టి విగ్రహాలు నిమజ్జనం అనంతరం సహజంగా మట్టిలో కలిసిపోవడంతో నీటి వనరులపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించవచ్చన్నారు. విగ్రహాలను కొనుగోలు చేసే సమయంలో అవి మట్టితో తయారు చేశారా? సహజ రంగులను ఉపయోగించారా? అనే విషయాలను ప్రజలు పరిశీలించాలని సూచించారు. చిన్నారులు, యువతలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. "భక్తి మనసులో ఉండాలి.. ప్రకృతిపై బాధ్యత చేతల్లో కనిపించాలి" అని నాయకులు పేర్కొన్నారు. మట్టి గణపతిని ప్రతిష్ఠించి చెరువులు, కుంటలు, నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎల్డీ యువజన వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇంగ్లే నాగరాజు, పత్తిపాక ప్రవీణ్, సూడి హరీష్ రెడ్డి, సోషల్ మీడియా బాధ్యులు తాటి పాముల సురేష్, బాను ప్రకాష్‌తో పాటు కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్‌కు ఘన స్వాగతం



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్ :** మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి. రాంప్రసాద్ను మీడియా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రాంప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో సీఐ రాంప్రసాద్ విజయవంతంగా సేవలందిస్తూ ప్రజలకు మరింత చేరువగా పనిచేయాలని మీడియా ప్రతినిధులు ఆకాంక్షించారు. మహబూబాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నాయక్, సురేష్, సుధాకర్ తదితరులు పాల్గొని సీఐ రాంప్రసాద్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన పల్లా సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల విశాల భారతి :** మండలం,నీర్మాల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కట్ట ఐలయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని,అలాగే నాగట్టి సిద్దయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి వారి ఇంటికి వెళ్ళి మరణించిన వారి చిత్రపటాలకు పూలు చల్లి వారి కుటుంబసభ్యులను ఓదార్చి,అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు ఇంటి మల్లారెడ్డి,మేడ రామ్ దయాకర్,మేడ చిరంజీవి,మేడ రాంచందర్,బింగి శ్రీనివాస్,వడ్లకొండ నరేష్,మేడ శ్రీను,మేడ శేఖర్,వడ్లకొండ శ్రీకాంత్,తదితర బీఆర్ఎస్ గ్రామ నాయకులున్నారు.

## జనగం రాజును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనిల్ కుమార్



**దేవరుప్పుల విశాల భారతి :** మండలం,చిన్నమడూర్ గ్రామానికి చెందిన జనగం రాజు ఇటీవల కాలికి గాయం కాగా హన్మకొండలోని రాజయ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి జనగం రాజును పరామర్శించి,ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,అప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కొడగాని అనూష నరసింగరావు,మండల నాయకులు మోటికే చంద్రశేఖర్,గ్రామ శాఖ అధ్యక్షుడు కూకట్ల కొమురయ్య, గనుపాక ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ను యాదగిరికి అందజేసిన ఎస్సై సృజన్ కుమార్



**దేవరుప్పుల విశాల భారతి :** మండలం,రాంబోజి గూడెం గ్రామానికి చెందిన రాంపల్లి యాదగిరి అనే వ్యక్తి తన మొబైల్ ను ఆగస్టు 23న పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మొబైల్ ను సిఈఐఆర్ అనే సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రై చేసి మొబైల్ ను వెతికారు.ఈరోజు యాదగిరిని పోలీస్ స్టేషన్ కి రప్పించి అతనికి మొబైల్ ను అందజేసిన ఎస్సై సృజన్ కుమార్.వారితో పాటు సిబ్బంది యాకుబ్ ఉన్నారు.

## రేషన్ సేవల్లో పారదర్శకత పెంచేందుకే రేవంత్ సర్కార్ స్మార్ట్ కార్డుల పంపిణీ

**సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్**



**దేవరుప్పుల విశాల భారతి :** మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని,రేషన్ సేవల్లో పారదర్శకత పెంచేందుకే రేవంత్ సర్కార్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తుందని,ఆధునిక భద్రతా లక్షణాలతో రూపొందించిన ఈ కార్డుల్లో క్యూఆర్ కోడ్ వంటి సదుపాయాలు ఉండటంతో రేషన్ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు పారదర్శకత పెరుగుతుందని,అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,లబ్ధిదారులు తమ రేషన్ కార్డు వివరాలను సక్రమంగా పరిశీలించుకోవాలని,గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీపై నిర్లక్ష్యం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేదల సంక్షేమం కోసం నూతన రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను అమలు చేస్తోందని,ప్రజా పాలన ద్వారా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్ర కోమలత,కార్యదర్శి సతీష్,వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య,గోడిశాల శ్రీనివాస్,కారుపోతుల సందీప్,రమేష్,కారోబార్ వెంకట్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ సిమెంట్ దందా గుట్టురట్టు, 107 బస్తాలు సీజ్

**చౌటుప్పల్,విశాల భారతి:** చౌటుప్పల్ పోలీసులు శుక్రవారం అక్రమ సిమెంట్ దందాపై దాడులు నిర్వహించి భారీగా నకిలీ సిమెంట్ బస్తాలను పట్టుకున్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్ హెచ్ ఓ జి. మన్మధ కుమార్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం సుమారు 3:30 గంటల ప్రాంతంలో పోలీసులు రెండు చోట్ల తనిఖీలు చేపట్టారు. ఏఎస్ఐ పి. కరుణాకర్ తంగేడు వనం వద్ద 82 బస్తాలు, హెడ్ కానిస్టేబుల్ ఎ. సైదయ్య (1226) తూప్రాన్ పేట గ్రామంలో 25 బస్తాల లూస్ సిమెంటును అక్రమంగా బస్తాల్లో నింపుతుండగా పట్టుకున్నారు. మొత్తం 107 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు.

**పట్టుబడిన వ్యక్తులను:** దేశ గోని సుధాకర్ s/o దానయ్య, 45 సం.లు, వృత్తి: బిజినెస్, r/o చౌటుప్పల్ టౌన్,గుండాల శ్రీను s/o సోమయ్య, 50 సం.లు, వృత్తి: బిజినెస్, r/o చిట్యాల గా గుర్తించారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్ తెలిపారు.



# జాయింట్ చెక్ పవర్ విధానాన్ని రద్దు చేయాలి

- సర్పంచుల సంఘం వ్యవస్థాప అధ్యక్షులు సోదాని భూమన్న యాదవ్
- రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు భీమిడి జి. ప్రదీప్



**చౌటుప్పల్,విశాల భారతి:** గత ప్రభుత్వం అమలు చేసిన నిధుల ఫ్రీజింగ్ విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం సడలించి, గ్రామ పంచాయతీలు నేరుగా నిధులు వాడుకునేలా జనరల్ అకౌంట్ సౌకర్యం కల్పించడంపై సర్పంచుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పంచాయితీ సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సోదాని భూమన్న యాదవ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క రాఘవేందర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ ఆధ్వర్యంలో శనివారం పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలకు స్వేచ్ఛ కల్పించినందుకు మంత్రి సీతక్కను రాష్ట్ర సర్పంచుల సంఘం నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచుల సంక్షేమం కోసం పలు కీలక డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు.

**వారి ప్రధాన డిమాండ్లు ఇలా ఉన్నాయి:** సర్పంచ్ ల గౌరవ వేతనాన్ని రూ. 25,000/ కు పెంచాలి. జాయింట్ చెక్ పవర్ విధానాన్ని రద్దు చేయాలి.15వ ఆర్థిక సంఘం నిధులపై పూర్తి అధికారం సర్పంచ్ లకే ఇవ్వాలి.గ్రామపంచాయతీ కరెంట్ బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలి.ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన రూ. 10 లక్షల నిధులను వెంటనే విడుదల చేయాలి. ఈ డిమాండ్లపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. త్వరలోనే సర్పంచుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జనరల్ సెక్రెటరీ దీప్తి రామకృష్ణ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు భూక్య భరత్‌కు ఘన సన్మానం

- విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న భూక్య భరత్‌కు బంచరాయితండ గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు భరత్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు. మహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మగూడెం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న భూక్య భరత్ విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందిస్తూ, వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. మహబూబాబాద్‌లో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరుద్ర వెంకటేశ్వర్లు చేతుల మీదుగా భరత్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. భూక్య భరత్‌కు లభించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు బంచరాయితండ గ్రామానికే గర్వకారణమని అన్నారు. మారుమూల ప్రాంతానికి చెందిన వ్యక్తిగా విద్యారంగంలో తన ప్రతిభను చాటుకుని ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఉపాధ్యాయుడిగా భరత్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో భరత్ బాధ్యత మరింత పెరిగిందని, భవిష్యత్తులోనూ విద్యార్థుల కోసం మరింత అంకితభావంతో పనిచేసి మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్నం, రామారావు, మోతిలాల్, నరేష్, దేవేందర్, కిషోర్, సంజయ్, శివరాం, కళ్యాణ్, సునీల్, అశోక్, ప్రశాంత్, నితిన్, ఠాగూర్, సాయి తదితర గ్రామస్థులు పాల్గొని భూక్య భరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# డిగ్రీ పట్టా పండగ

- ఉన్నత విద్యామండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి.



**ముషీరాబాద్,విశాల భారతి:** దేశ జనాభాలో దాదాపు 50 శాతం మంది 26 27 ఏళ్ల లోపు యువతే ఉన్నారని వారికి నాణ్యమైన విద్యతో పాటు సరైన ఉపాధి మార్గదర్శకత్వం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. కాచిగూడలోని మున్నూరుకాపు భవన్ మ్యాడం అంజయ్య వేదికలో శనివారం నిర్వహించిన అవంతి కళాశాల పట్టభద్రుల దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. అనంతరం బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ యువత విద్యను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని, అందుకే రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రాడ్యుయేషన్ స్థాయిలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. డిగ్రీ దండగ కాదు.. పండగ' అనే నినాదాన్ని నిజం చేస్తూ, మూడేళ్లు లేదా నాలుగేళ్ల చదువు పూర్తయిన వెంటనే విద్యార్థులకు ఉద్యోగావకాశాలు లభించేలా గత ఏడాది కాలంగా కసరత్తు చేసి సరికొత్త పాఠ్య ప్రణాళికను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వినూత్న కోర్సులను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. రక్షణ రంగం, విమానయానం, విమానాశ్రయాల నిర్వహణ, సముద్ర తీర భద్రత, అంతర్జాల రక్షణ, పర్యావరణ అధ్యయనం, రక్షణ అధ్యయనం వంటి మార్కెట్ ఆధారిత నూతన కోర్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఇప్పటికే కొన్ని కళాశాలల్లో భద్రతా అధ్యయనాలు ప్రారంభించామని, రానున్న విద్యా సంవత్సరం నుంచి విమానయాన, సముద్ర భద్రత, రక్షణ రంగాలకు అవసరమైన నైపుణ్య కోర్సులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని వివరించారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు మానవ వనరులను తీర్చిదిద్దడంలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆచార్య ఎన్. వెంకటరమణ, అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. ప్రియాంక, శ్రవణ్ కుమార్, ఎం.వి.ఎస్.ఎస్. నందీశ్, డాక్టర్ వై. జయప్రద, డాక్టర్ శేష తలసాయి, డాక్టర్ ఉమాపతి రెడ్డి, ఆచార్య ఎస్. అప్పారావు, డాక్టర్ బైస స్వాతి, డాక్టర్ బి. రాజ్ కమల్, డాక్టర్ ఎస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సైకిళ్ల పంపిణీ చేసిన కమిషనర్ కే.సుజాత



**పాల్వంచ విశాల భారతి: సెప్టెంబర్ 12,:** శ్రీనివాస కాలనీలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్ లో అథ్లెటిక్స్ లో శిక్షణ పొందుతున్న గిరిజన క్రీడాకారిణులకు వాకర్స్ క్లబ్ సభ్యులు కాల్వ ప్రకాష్, కట్ట వెంకట నారాయణ, సంజీవరావు , రామ్మూర్తి, రెహమాన్ సహకారంతో బహూకరించిన సైకిళ్లను కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే. సుజాత క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సుజాత మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించి మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు సైకిళ్లు అందజేసిన దాతలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో తమ వంతు సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కాల్వ ప్రకాష్ మాట్లాడుతూ, గత కొంతకాలంగా క్రీడాకారులు దూర ప్రాంతాల నుంచి గ్రౌండ్‌కు నడిచి వచ్చి అథ్లెటిక్స్ ప్రాక్టీస్ చేస్తున్న విషయాన్ని గమనించి, తమ మిత్రులతో కలిసి వారికి సైకిళ్లు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్రీడాకారుల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటీవల డాక్టరేట్ పొందిన మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సంజీవరావు ను కమిషనర్ కే.సుజాత సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు కనగాల అనంతరాములు, చావా రవి, ఆర్ఎంపీ డి. కృష్ణాఅర్జున్ రావు, రాణి, ఎలక రామస్వామి,పీడీ సునీత , జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్, అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేందర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు దళిత వ్యతిరేక మనస్తత్వం

- సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్ తీవ్ర ధ్వజం

**సికింద్రాబాద్, విశాల భారతి :**



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, మంచి పనులను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు శాసనసభ కార్యకలాపాలను అడ్డుకునేందుకు కుట్ర పన్నారని సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముషీరాబాద్ లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వేదికగా రచించిన ఈ వ్యూహంలో భాగంగానే బీఆర్ఎస్ నాయకులు నల్ల చొక్కాలతో సభకు వచ్చి గందరగోళం సృష్టించారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలు అత్యున్నత స్థానంలో ఉన్న స్పీకర్‌ను దూషించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని, అనంతరం ఫామ్‌హౌస్ సమీపంలో శుద్ధి కార్యక్రమాలు చేపట్టడం వారి దళిత వ్యతిరేక అహంకారానికి పరాకాష్ట అని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో అధికారం చెలాయించిన పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకత్వం దళితులను దారుణంగా మోసం చేసిందని దీపక్ జాన్ దుయ్యబట్టారు. తెలంగాణ వస్తే తొలి ముఖ్యమంత్రిని దళితుడినే చేస్తామని మాట తప్పారని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న హామీని గాలికొదిలేశారని విమర్శించారు. దళిత నేత తాటికొండ రాజయ్యను ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి అర్ధాంతరంగా తొలగించడం నుంచి, నేరెళ్లలో ఇసుక మాఫియాపై ప్రశ్నించిన దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేయడం వరకు అడుగడుగునా దళిత ద్రోహానికి పాల్పడ్డారని ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండా, దళిత బంధు పథకాన్ని అర్హులైన నిరుపేద దళితులకు దూరం చేసి తమ పార్టీ నాయకులకు, అనుచరులకే కట్టబెట్టారని, పేదలకు దక్కాల్సిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో దళితులకు వారి న్యాయమైన వాటాను ఎగనామం పెట్టారని మండిపడ్డారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ దళితుల అభ్యున్నతి కోసం నిబద్ధతతో పనిచేస్తోందని దీపక్ జాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మల్లు భట్టి విక్రమార్కను ఉప ముఖ్యమంత్రిగా నియమించి, ఆర్థిక, ఇంధన శాఖలతో పాటు దళిత వర్గానికి చెందిన నేతలకు ఆరోగ్యం, కార్మిక వంటి కీలక శాఖలను అప్పగించి గౌరవించిన విషయాన్ని ప్రస్తావించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దామోదరం సంజీవయ్యను తొలి దళిత సీఎంగా చేసిన ఘనతతో పాటు మహారాష్ట్ర, పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో దళితులను సీఎం పీఠంపై కూర్చోబెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని వివరించారు. ఎస్సీ సబ్ ప్లాన్ అమలు, ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉండడం, ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను గణనీయంగా పెంచడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. శాసనసభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలను తక్షణమే పదవుల నుంచి బర్తరఫ్ చేయాలని, వారి శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎర్రవల్లి వద్ద అమానవీయ రీతిలో శుద్ధీకరణ పేరిట విద్వేషపూరిత చర్యలకు పాల్పడిన బీఆర్ఎస్ నేతలపై తక్షణమే చట్టపరమైన కేసులు నమోదు చేయాలని దీపక్ జాన్ ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని కోరారు.

# పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన కామ్రేడ్ సీతారాం ఏచూరి



- **ఉత్తమ పార్లమెంట్ సభ్యుడిగా గుర్తింపు**
- **మెడికల్ విద్యార్థుల కోసం మృత దేహాన్ని దానం చేసిన వ్యక్తి**

**విశాల భారతి ఇబ్రహీంపట్నం**

యాచారం మండలం పరిధిలోని మాల్ కేంద్రంలో ప్రపంచ మేధావి ,సిపిఎం అగ్ర నేత, సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, ఉత్తమ పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ వర్ధంతి సందర్భంగా సిపిఎం యాచారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఉన్నతమైన కుటుంబంలో పుట్టి నిరంతరం పేద ప్రజల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని అన్నారు. ఈ సీతారాం ఏచూరి జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో విద్యార్థిగా చదువుతున్న సమయంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని విధించిన సమయంలో ఎవరూ ఆమెకు వ్యతిరేకంగా మాట్లాడని సమయంలో సీతారాం ఏచూరి ఆమెకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆమె వైఛాన్సలర్ పదవిని రాజీనామా చేపించిన గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు. అయినా జేఎన్యు అధ్యక్షుడిగా ఎన్నికై విద్యార్థుల సమస్యల మీద పోరాటం చేస్తూ దేశంలో ఉన్న విద్యార్థుల సమస్యల మీద ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు బాధ్యతలు కూడా నిర్వహించాడని గుర్తు చేశారు. బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికై రాజ్యసభలో ఆయన ప్రసంగాన్ని ప్రతిపక్ష సభ్యులు కూడా శ్రద్ధగా వినే వాళ్ళని అన్నారు. ఆయన రాజ్యసభ సభ్యుడు ఉన్నప్పుడే ఉత్తమ పార్లమెంట్ సభ్యుడుగా గుర్తు పొందారని అన్నారు. కేంద్రంలో ఉన్న మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా దేశంలో ఉన్న అన్ని లౌకిక రాజకీయ పార్టీలను ఏకం చేసి ఇండియా కూటమి ఏర్పాటు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి బ్రతికి ఉన్నప్పుడు నిరంతరం పేద ప్రజలకు హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ చనిపోయిన తర్వాత కూడా ఆయన మృతదేహాన్ని మెడికల్ పేద విద్యార్థుల పరిశోధన కోసం మృతదేహాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. ఆయన ప్రపంచ మేధావిగా గుర్తు పొందారని అన్నారు. ఆయనకు నివాళి అర్పించినట్టంటే కేంద్రంలో ఉన్న మతోన్మాద బీజేపీ పార్టీకి పోరాటం చెయ్యడమే నిజమైన అసలైన నివాళులు అర్పించడం అని అన్నారు. విద్యార్థులు, యువకులు , పేద ప్రజలు కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్ ,ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య, కే తావు నాయక్, కే జగన్, విప్లవ కుమార్, శాఖ కార్యదర్శి బి సత్యనారాయణ , గిరి కాంత్, భూషణ్, నాయకులు సాయికుమార్, బీ జంగయ్య, రాములు, రమేష్, వెంకటేష్, శ్రీకాంత్, రాజు, నరసింహ, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీలు సక్రమంగా లేక రోడ్డెక్కుతున్న వరద నీరు

- పాల్వంచలో వాహనదారులకు తప్పని ఇబ్బందులు
- ఆక్రమణలతో మరింత అధ్వానంగా పారుదల వ్యవస్థ

**పాల్వంచ విశాల భారతి సెప్టెంబర్ 12:-**



పాల్వంచ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారీ వరద నీరు రోడ్లపైకి చేరుతోంది. దీంతో ప్రధాన రహదారులు, కాలనీల లోని వీధులు జలమయంగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిసేపు వర్షం కురిసినా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో సాధారణ రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. పట్టణంలోని పలు కాలనీల్లో వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు అవసరమైన డ్రైనేజీ కాలువలు ఉన్నప్పటికీ వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం సమస్యకు ప్రధాన కారణంగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారం, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించక పోవడంతో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు. ఫలితంగా వర్షపు నీరు డ్రైనేజీల్లోకి వెళ్లకుండా రోడ్లపైకి చేరుతోంది.

**మ్యాన్‌హోళ్లతో ప్రమాదం పొంచి ఉంది**

రోడ్లపై వరద నీరు నిలిచిపోవడంతో డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు, కాలువల గుంతలు ఎక్కడ ఉన్నాయో వాహనదారులకు స్పష్టంగా కనిపించని పరిస్థితి నెలకొంటోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నీటిలో ప్రయాణించే సమయంలో గుంతలు, మ్యాన్‌హోళ్లు గుర్తించలేక ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మార్కెట్ ఏరియాలో ఆక్రమణలతో ఇబ్బందులు**

పాల్వంచ మార్కెట్ ప్రాంతంలో డ్రైనేజీ కాలువలపై కొందరు వ్యాపారులు, దుకాణ యజమానులు ఆక్రమణలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దుకాణాలను రోడ్డు వైపు విస్తరించడం, డ్రైనేజీలను కప్పివేయడం వంటి చర్యల కారణంగా కాలువలను శుభ్రం చేయడం, పూడిక తొలగించడం కష్టంగా మారుతోందని స్థానికులు అంటున్నారు. దీంతో వర్షపు నీరు వెళ్లే మార్గం సన్నగిల్లి చివరకు రోడ్డుపైనే ప్రవహించే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంటున్నారు.

**ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**

పట్టణంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే కేవలం వర్షాలు వచ్చినప్పుడు తాత్కాలిక చర్యలు చేపట్టడం కాకుండా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన కాలువలు, చిన్న డ్రైనేజీలను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో శుభ్రం చేయడంతో పాటు అవసరమైన చోట్ల డ్రైనేజీల సామర్థ్యాన్ని పెంచాలని సూచిస్తున్నారు. అలాగే కాలువలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలి**

పాల్వంచ పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా ప్రత్యేక వర్షపు నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచాలని కోరుతున్నారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా రోడ్లపై నీరు నిలిచిపోకుండా, డ్రైనేజీ కాలువల్లో పూడిక, చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు.

# పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తాను

- అధ్యక్షులు - మంద జగన్



**సికింద్రాబాద్, విశాల భారతి :** సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మంద జగన్‌ను సంఘం నాయకులు, సభ్యులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సంఘంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతూ, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని మంద జగన్ తెలిపారు. తన ఎన్నిక సందర్భంగా సన్మానించి, అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంఐఎం చేతుల్లోకి సికింద్రాబాద్

- బీజేపీ నేత గుండగోని భరత్ గౌడ్



**సికింద్రాబాద్, విశాలభారతి :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంకు తొత్తులుగా వ్యవహరిస్తున్నాయని బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్ మండిపడ్డారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నిజాం మెడలు వంచి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విముక్తి కల్పిస్తే, నాడు కేసీఆర్, నేడు రేవంత్ రెడ్డి మాట తప్పి అధికారికంగా నిర్వహించకుండా ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తే, రేవంత్ ప్రభుత్వం అన్నదమ్ములు, మంత్రుల దోపిడీకి తెరతీసిందని భరత్ గౌడ్ విమర్శించారు. పశ్చిమ బెంగాల్ నుంచి వస్తున్న రోహింగ్యాలకు భోలక్‌పూర్, పద్మారావునగర్, మెట్టుగూడ ప్రాంతాల్లో దొంగ ఓట్లు సృష్టిస్తూ, సికింద్రాబాద్‌ను సైతం పాతబస్తీలా మార్చి ఎంఐఎం చేతుల్లో పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం నుంచి పటేల్ విగ్రహం వరకు భారీ మహిళా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే ఈ వేడుకలను ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు టి.రాజశేఖర్ రెడ్డి,మేకల సారంగపాణి,రమేష్ రామ్,నగేశ్,ఆనంద్,కనకట్ల హరి,సురేశ్,నవీన్,అశ్విని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో తెలంగాణ రెడ్డి సంఘం ఫిర్యాదు



**విశాల భారతి ఇబ్రహీంపట్నం :** రెడ్లపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రెడ్డి సంఘం ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తెలంగాణ రెడ్డి సంఘం అధ్యక్షులు బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొట్టం మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఫిర్యాదు అందజేశారు. సెప్టెంబర్ 5న నకిరేకల్ లో ముఖ్యమంత్రి సభ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉల్లంగిస్తు , క్యూ న్యూస్ వేదికగా తీన్మార్ మల్లన్న రెడ్లకు నీతి జాతి లేదంటూ అసభ్యకరంగా దూషించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు తెలంగాణ సమాజంలో వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు పెంచి, ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసి శాంతిభద్రతల సమస్య తలెత్తేలా ఉన్నాయని, దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి శిక్షించాలని కోరారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో సుదిని శివరామ్ రెడ్డి, సంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,డి. సురేందర్ రెడ్డి,జి. రమణా రెడ్డి,ఏ. రాజశేఖర్ రెడ్డి, పి. విష్ణువర్ధన్ రెడ్డి, బి. సందీప్ రెడ్డి పి. శ్రీకాంత్ రెడ్డి, కె. శ్రీనివాస్ రెడ్డి ఎం. కృష్ణా రెడ్డి,ఎం. అరుణ్ రెడ్డి, వి. శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ గణేష్‌కు భారీ రద్దీ

**విశాల భారతి, హైదరాబాద్ :** అత్యంత ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ బడా గణేష్ దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది ఉత్సవాల సందర్భంగా దాదాపు 30 లక్షల మందికి పైగా భక్తులు స్వామివారి దర్శనానికి వస్తారని అంచనా వేస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ వెల్లడించారు. ఈ భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ స్తంభించకుండా, భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా 500 మంది ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా విధుల్లో నియమించినట్లు ఆయన తెలిపారు. భక్తులు సులభంగా స్వామివారిని దర్శించుకోవడానికి వీలుగా నాలుగు వేర్వేరు మార్గాలను అందుబాటులోకి తెచ్చారు. వీఐపీల కోసం ప్రత్యేక రూట్‌ను కేటాయించగా, మెట్రో స్టేషన్ నుంచి దిగి వచ్చే భక్తులు నేరుగా దర్శనానికి వెళ్లేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రం కాకుండా ఉండాలంటే భక్తులందరూ ప్రజా రవాణా వ్యవస్థలైన మెట్రో, ఎంఎంటీఎస్ (MMTS), ఆర్టీసీ (RTC) స్పెషల్ బస్సులను ఎక్కువగా వినియోగించుకోవాలని జాయింట్ సీపీ కోరారు. ఒకవేళ సొంత వాహనాల్లో రావాల్సి వస్తే, కుటుంబ సభ్యులు లేదా మిత్రులు కార్ పూలింగ్ పద్ధతిని పాటించి ఒకే వాహనంలో రావడం ద్వారా రోడ్లపై వాహనాల రద్దీని గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు.



# నటి అమీషా పటేల్ నివాసంలో దొంగతనం

బాలీవుడ్ ప్రముఖ నటి అమీషా పటేల్ కుటుంబానికి చెందిన ముంబైలోని చర్చ్‌గేట్ నివాసంలో జరిగిన భారీ చోరీ కలకలం రేపింది. ఆమె నివాసంలో రూ. 5 లక్షల విలువైన వజ్రాలు పొదగబడిన బంగారు గాజు చోరీకి గురైన ఘటనపై అమీషా మేనేజర్ మరియు పోలీసులు వివరాలు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఆమె ఇంట్లో గత 18 నెలలుగా గృహకార్మికురాలిగా పనిచేస్తున్న 40 ఏళ్ల సీమా ఘాటేను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఏడాది జనవరి నెలలో అమీషా పటేల్ తల్లి ఆశా పటేల్ తమ ఇంట్లో విలువైన ఆభరణాలు మిస్ అయినట్లు గుర్తించారు. ఈ చోరీకి ఇంట్లో పనిచేసే సీమా ఘాటేపైనే అనుమానం ఉండటంతో, ఆమెను పలుమార్లు నగలు వెనక్కిఇవ్వాలని కోరారు. అయితే ఆమె నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో చివరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 306 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్రైమ్ డిటెక్షన్ బృందం గాలింపు చర్యలు చేపట్టి నిందితురాలు సీమా ఘాటేను విరార్ ప్రాంతంలో అదుపులోకి తీసుకుంది. అనంతరం ఆమెను ముంబై కోర్టులో హాజరుపరచగా, కోర్టు ఆమెను సెప్టెంబర్ 15 వరకు పోలీసు కస్టడీకి అనుమతించింది. ప్రస్తుతం పోలీసులు దొంగిలించిన ఆభరణాలను రికవరీ చేసే పనిలో నిమగ్నమయ్యారు. అలాగే ఈ చోరీ వెనుక ఆమెకు ఎవరైనా సహచరులు ఉన్నారా లేదా అనే కోణంలోనూ, ఆమె పూర్వాపరాలపై విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై అమీషా పటేల్ కానీ, ఆమె కుటుంబ సభ్యులు కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కాగా, అమీషా పటేల్ చివరిసారిగా సన్నీ డియోల్ సరసన నటించిన 'గదర్ 2' (2023) చిత్రంలో కనిపించారు. బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ. 600 కోట్లకు పైగా వసూలు చేసిన ఈ సినిమా ఆమెకు మంచి రీఎంట్రీని అందించింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.